VISALAANDHRA VIJAYAWADA PHONE: No: 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A- 193

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 6 ఫిబ్రవరి 1960 * శనివారం [సంచిక 296



అమెరికా రాకెట్ ప్రయోగ వైఫల్యం

కాలిఫోర్నియా, ఫిబ్రవరి 5

భూమిచుట్టూ ఉపగ్రహంగా తిరగడానికి నిన్న యిక్కడ ప్రయోగించిన రాకెట్ విఫలమైంది రాకెట్ ప్రయోగించిన కొద్ది సెకన్లకు లేదిక్కడ విధ్వంసం విఫలమైంది. తగినంత వేగం అందుకోలేక పోవడంవలన భూమ్యాకర్షణ పరిధిని దాటలేకపోయింది.

కమ్యూనిస్టుపార్టీ కేరళ ప్రజాసీకంలో నేటికీ ప్రథమ పార్టీయే

ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తూ కేరళ కమ్యూనిస్టు సెక్రటేరియట్ ప్రకటన

కేరళ ఎన్నికలలో ఆయా పార్టీలకు పోలయిన ఓట్లు

కాంగ్రెసు కూటమికి 43 లక్షల 37 వేలు కమ్యూనిస్టు పక్షానికి 35 లక్షల 50 వేలు

తిరువనంతపురం, జనవరి 4

కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ కూటమిలోని అన్ని పార్టీలు కలిసి మొత్తం 43 లక్షల 37 వేల ఓట్లు రాగా, కమ్యూనిస్టు పార్టీకి, ఆ పార్టీ బలపరచిన స్వతంత్రులకు కలిసి 35 లక్షల 50 వేల ఓట్లు వచ్చాయి అంటే మొత్తం పోలయిన 81 లక్షల 93 వేల ఓట్లలో కాంగ్రెస్ కూటమికి నూటికి దాదాపు 53 ఓట్లు, కమ్యూనిస్టుపార్టీకి, ఆ పార్టీ బలపరచిన స్వతంత్రులకూ నూటికి 43 ఓట్లు పడ్డాయి

గత ఎన్నికల్లో కాంగ్రెస్ 124 సీట్లకు పోటీచేసింది కాంగ్రెస్ యితర పార్టీలతో చేసుకున్న ఒప్పందం ఫలితంగా ఈసారి 80 సీట్లలో మాత్రమే తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది బలప్పటికీ గతంలోకన్నా ఎక్కువ సీట్లే కాక, ఎక్కువ ఓట్లు కూడా సంపాదించింది గత ఎన్నికలలో 48 సీట్లకు 23 లక్షల 9 వేల ఓట్లురాగా, ఈ దఫా 68 సీట్లకు 27 లక్షల 91 వేల ఓట్లు వచ్చాయి

ప్రజాసోషలిస్టుపార్టీ బలంకూడా ఈసారి పెరిగింది గతంలో పోటీచేసిన సీట్లలో సగం వాటాకే ఈ పార్టీ అభ్యర్థులు ఈసారి పోటీచేశారు వీరు నిలబెట్టిన 83 అభ్యర్థులలో 20 మంది గెలుపొందారు గత ఎన్నికలలో గెల్చిన పి యస్ పి అభ్యర్థులు 9 మంది అప్పుడు 6 లక్షల 28 వేల ఓట్లు మాత్రమే రాగా, ఈ దఫా 11 లక్షల 46 వేల ఓట్లు సంపాదించారు ముస్లిలీగ్ గత ఎన్నికలలో 18 సీట్లకు పోటీచేసి 8 సీట్లు గెల్చుకొన్నది ఈసారి 12 సీట్లకు మాత్రమే పోటీచేసినా, 11 సీట్లు సంపాదించింది గతంలో ఈ పార్టీకి పోలయిన ఓట్లు 2 లక్షల 75 వేలు, ఈసారి పోలయినవి 4 లక్షలు

కమ్యూనిస్టు పార్టీ గత ఎన్నికలలో వందసీట్లకు పార్టీ అభ్యర్థులను పోటీపెట్టి 60 సీట్లలో గెలుపొందింది ఈదఫా కమ్యూనిస్టు పార్టీ 102 సీట్లలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టగా 26 మంది మాత్రమే వెనక్కారు అయితే ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ గత ఎన్నికలలో కన్న ఎక్కువ ఓట్లు సంపాదించింది గత ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి 20 లక్షల 50 వేల ఓట్లు రాగా, ఈసారి 29 లక్షల 75 వేల ఓట్లు వచ్చాయి ఇదిగాక, కమ్యూనిస్టు పార్టీ బలపరచిన స్వతంత్రులకు 5 లక్షల 74 వేల ఓట్లు వచ్చాయి వీరిలో ముగ్గురు గెలుపొందారు ఇప్పటి శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ పక్షంవారి బలం 29 గత శాసనసభలో వీరి బలం 65

ఆర్ యస్ పి (రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ) వారు, ఈసారికూడా ఎన్నికల కమిషన్చే రాష్ట్రపార్టీగా గుర్తింపబడడానికి కావలసిన కనీస ఓట్లు సంపాదించలేకపోయారు రాష్ట్ర పార్టీ గుర్తింపబడటానికి మొత్తం పోలయిన ఓట్లలో నూటికి 3 5 ఓట్లు రావలసివుండగా ఆర్ యస్ పి నిలబెట్టిన అభ్యర్థులు 18 మంది కలసి మొత్తం 1 లక్షా 6 వేలు అంటే నూటికి 1 2 వోట్లు మాత్రమే సంపాదించగలిగారు అయితే గత కేరళ శాసనసభలో ఈ పార్టీ ప్రతినిధి ఒక్కరుకూడా లేరు ఈ సారి మాత్రం ఒక అభ్యర్థి గెలిచాడు

రద్దయిన కేరళ శాసనసభలోని 71 మంది సభ్యులు ఈ ఎన్నికలలో వెనక్కారు వీరిలో 35 మంది కాంగ్రెసు వారు 9 మంది ప్రజా సోషలిస్టులు 6 గురు ముస్లిలీగువారు 18 కమ్యూనిస్టులు, ఇద్దరు కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్రులు, ఒకరు ఏ పార్టీకి చెందని స్వతంత్ర అభ్యర్థి గతంలో శాసనసభ్యులుగా వుండి ఈసారి పోటీచేసిన వారిలో 35 మంది ఓడిపోయ్యారు వీరిలో 31 మంది కమ్యూనిస్టులు ఇద్దరు కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్రులు ఇద్దరు కాంగ్రెస్ వారు

కొత్త శాసనసభలో 7 మంది మహిళలు వున్నారు 5 గురు కాంగ్రెస్ పార్టీవారు, ఇద్దరు కమ్యూనిస్టులు వీరిలోకేరళం నియోజకవర్గ నుండి పోటీ చేసి ఓడిపోయిన శ్రీమతి రోశమ్మ పున్నూస్ తప్ప, రద్దయిన శాసనసభలోని మహిళలందరు ఈ దఫా ఎన్నికయ్యారు కొత్తగా ఎన్నికయిన స్త్రీలు శ్రీమతి ఆర్ కె సరస్వతి అమ్మ, శ్రీమతి నమసాత్ బీబీ

డిపాజిట్లు పోయినవారు

ఈ ఎన్నికల్లో 51 మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు ఇప్పటి ఫలితాల్లో కె యస్ పి కి చెందిన 14 గురు, ఆర్ యస్ పి కి చెందిన 10 మంది, ముగ్గురు జనసంఘ అభ్యర్థులూ, ముగ్గురు లోహియా సోషలిస్టులూ, 17 మంది స్వతంత్రులూ డిపాజిట్లు కోల్పోయారు

ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ పి యస్ పి, లీగ్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన అభ్యర్థులెవరూ ఈదఫా డిపాజిట్లు కోల్పోలేదు

భారత కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కేరళ ఎన్నికల ఫలితాలను గురించి పరిశీలించడానికై భారత కమ్యూనిస్టు పార్టీ సెక్రటేరియట్ నేడిక్కడ సమావేశమైంది

ఈ ఎన్నికలలో పొందిన లాభాలు, నష్టాలను గురించీ, ముందు కర్తవ్యాలను గురించీ యీ సెక్రటేరియట్ రేపొక ప్రకటన చేయవచ్చునని భావిస్తున్నారు

నేటి యీ సమావేశానికి ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్, శ్రీ బసవపున్నయ్య శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ పి సి జోషీ హాజరైనారు

పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశానికి ఇప్పటికింకా ఒక తేదీ నిర్ణయించడం జరుగక పోయినప్పటికీ వచ్చేవారంలో ఆ సమావేశం జరిగే అవకాశమున్నదని తలుస్తున్నారు

ఢిల్లీకి సోవియట్ అధ్యక్షుని పునరాగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్ నేపాల్‌లో రెండురోజులు పర్యటించిన అనంతరం నేడు తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు

రాజకీయాలలో కులమతశక్తులు తలఎత్తడం దేశానికే ప్రమాదమని హెచ్చరిక

ఎర్నాకుళం, ఫిబ్రవరి 5

ఎన్నికల ఫలితాలు తమకు ఆశాభంగం కలిగించి నప్పటికీ ఈ ఎన్నికలలో వచ్చిన ఓట్లనుబట్టి చూస్తే కమ్యూనిస్టు పార్టీ కేరళ ప్రజలలో నేటికీ ప్రథమ పార్టీగానే నిలచివున్నదనేది స్పష్టమనీ, కమ్యూనిస్టుపార్టీ మునుపటికన్న బలపడినట్లు ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయనీ కేరళకమ్యూనిస్టు సెక్రటేరియట్ నేడొక ప్రకటన చేసింది

కేరళ కమ్యూనిస్టు సెక్రటేరియట్ ఎన్నికల ఫలితాలను సమీక్షించడానికై నిన్నటినుండి ఇక్కడ సమావేశం జరుపుకున్నది

ఈ ప్రకటనలో ఇంకా ఇలాఉంది

"ఎన్నికలఫలితాలు పార్టీ ఊహించినట్లుగాలేవు కమ్యూనిస్టుపార్టీకి మునుపటికన్న చాలా తక్కువ స్థానాలు వచ్చాయి కానియీ ఎన్నికల్లోకమ్యూనిస్టుపార్టీ చిత్తయిపోయిందని ప్రతిపక్షాలు చిత్రిస్తున్నారు వాస్తవ విషయాలు ఇందుకు విరుద్ధంగా వున్నవి

"కమ్యూనిస్టుపార్టీ నేటికీ, కేరళ ప్రజలలో ప్రథమపార్టీగానే నిలచివుంది ఓట్లను చూచినప్పుడు దాని బలం మునుపటికన్నా పెరిగిందికూడా ఈ దఫా కమ్యూనిస్టు పార్టీ ఓట్ల సంఖ్యా పెరిగింది, పోలయిన ఓట్లలో పార్టీకి వచ్చిన ఓట్లశాతమూ పెరిగింది"

అయితే ఎన్నికలలో పార్టీ అనుకోని విధంగా సీట్లు కోల్పోయినమాట వాస్తవమని ప్రకటనలో పేర్కొన్నారు

సెక్రటేరియట్ తమ ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

"1957 ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ ఆ పార్టీ బలపరచిన స్వతంత్రులు 28 లక్షల 78 వేల ఓట్లు అంటే పోలైన ఓట్లలో నూటికి 40 4 ఓట్లు సంపాదించారు మధ్యంతరపు ఎన్నికలలో వీరంతా కలిసి సంపాదించిన ఓట్లు 35 లక్షల 77 వేలు అంటే పోలైన 80 లక్షల 90 వేలలో 44 2 శాతమన్నమాట

అదే సమయంలో "విముక్తిపోరాటం"లో పాల్గొన్న పార్టీలు, స్వతంత్రులందరు కలిసి 1957 ఎన్నికలలో 38 లక్షల 8 వేల ఓట్లు అంటే నూటికి 38 ఓట్లు సంపాదించారు ఇప్పుడు వీరంతా కలిసి 45 లక్షల 15 వేలు అంటే నూటికి 55 8 ఓట్లు గడించారు

ఒక్కి కాంగ్రెస్, పి యస్ పి, లీగ్ కూటమిని మాత్రమే తీసుకొన్నప్పటికీ, కమ్యూనిస్టు పార్టీ, ఆ పార్టీ బలపరచిన స్వతంత్రులూ సంపాదించిన ఓట్ల నిష్పత్తి 8 8 శాతం పెరగ్గా ఈ కూటమి సంపాదించిన ఓట్ల నిష్పత్తి 52 94 శాతం నుండి 53 27 కు మాత్రమే పెరిగింది

కమ్యూనిస్టుపార్టీ సంపాదించిన ఓట్ల సంఖ్యలోను నిష్పత్తిలోనూ పెరిగింది ఇది కమ్యూనిస్టుపార్టీ బలానికి, ప్రజలకు ఆ పార్టీయందుగల ఆదరణకు నిదర్శనం

దీనంతటిని పట్టి కమ్యూనిస్టుపార్టీ నేటికీ కేరళ ప్రజల్లో ప్రథమ పార్టీగానే నిలిచివున్నదనీ, దాని బలం మునుపటికన్నా పెరిగిందనీ స్పష్టమవుతున్నది

"కమ్యూనిస్టుపార్టీపై తద్వ్యతిరేక శక్తులన్నీ ఏకమై విజృంభించిన పరిస్థితిల్లో కమ్యూనిస్టుపార్టీ బలం ఇలా పెరగడం, ఆ పార్టీని వ్యతిరేకించిన పార్టీల వ్యక్తుల ఓట్ల శాతం తరగడం గమనార్హమయిన విషయం

కాంగ్రెస్, పి యస్ పి, ముస్లిం లీగ్‌లు సంపాదించిన సీట్లుకాని, అవి సంపాదించిన ఓట్లుకాని ఆపార్టీల నిజమైన బలం వ్యక్తంచేయవు అవన్నీ తమ తమ శక్తియుక్తు లన్నిటినీ కూడగట్టుకొనవలసి రావడమేకాక, క్రైస్తవ, ముస్లిం మతసంస్థలపైన, నాయరు కులసంస్థలపైన ఆధారపడవలసి వచ్చింది కుల మత వైషమ్యాల ప్రాతిపదికను ఆధారంగా చేసుకొని ఓట్లు సంపాదించడానికి ఇవిరూపు కోలుపక వచ్చింది

ప్రజాస్వామ్యానికి విజయం కాదు

ఈ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యానికి విజయంకాదు మతం నుండి తొలిచేస్తామని కాంగ్రెస్ కులాధిపత్యాలను ప్రదర్శించవలసిందిగా, కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీలు, కేరళకుక్కుటాధిపతులను ప్రోత్సహించి లక్షలాది కులాధిపత్యాల ఓట్లు సంపాదించుకొన్నది ముస్లిలీగ్, నాయరు సొసైటీలాంటి కుల మత సంస్థలలో పొత్తుకలిపింది ఇందుమూలంగా జాతీయోద్యమం నిర్మించిన ఉదాత్తయువ విలువలకు, మన రాజ్యాంగానికి ఆధార భూతమయిన మతప్రసక్తిలేని ప్రజాస్వామ్య సూత్రాలకూ తీవ్రమైన విఘాతం కలిగింది

కేరళ రాజకీయ జీవితంలో ఈ కుల మతశక్తులు తలఎత్తడం కేరళ రాజకీయ సాంఘిక, ఆర్థిక అభివృద్ధికేకాక, మొత్తం దేశ జీవితానికే ప్రమాదం"

కేంద్రం కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దుచేసి కేరళలో జోక్యం కలిగించడం సరియైనదని చెప్పడానికై, కమ్యూనిస్టుపార్టీ కేరళ ప్రజలలో చాలామంది ఆదరాన్ని కోల్పోయిందనే వాదన తీసుకొచ్చింది విమోచన సమరం పెద్దఎత్తున సాగినా కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులన్నీ ఏకమై ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొన్నా, కమ్యూనిస్టు పార్టీకి వచ్చిన ఓట్ల నిష్పత్తి పెరిగింది అదే సమయంలో కమ్యూనిస్టు వ్యతిరేక శక్తుల ఓట్ల నిష్పత్తి తగ్గిపోయింది "విమోచన సమరం, కేరళలో కేంద్ర ప్రభుత్వ జోక్యం న్యాయమేనని ఈ ఎన్నికల ఫలితాలు రుజువుచేస్తున్నాయనేవారికి ఇంతకన్న చక్కని సమాధానంలేదు

ఎన్నికలయిపోయాయి ఇరమాదటయినా, గతంలో రాష్ట్రంలో చెలరేగిన వైషమ్యాలు తొలగి ప్రశాంత పరిస్థితులు ఏర్పడడానికి చిత్తశుద్ధితో అందరూపనిచేస్తారని కమ్యూనిస్టుపార్టీ ఆశిస్తున్నది

"కేరళ ప్రజల ఆర్థిక సాంఘికాభివృద్ధి అన్ని పార్టీల, వ్యక్తుల ప్రధాన లక్ష్యంగా వుండాలి కాబట్టి, కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం పాక్షిక వైఖరితోకాక విశాల దృక్పథంతో ఈ సమస్యను, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ తెచ్చిన వ్యవసాయ సంస్కరణల బిల్లు మొదలగు శాసనాల గతి ఏమౌతుందో అని ఆందోళనపడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి పూనుకోవాలి

"కమ్యూనిస్టుపార్టీ! కేరళ శాసనసభలో నిర్మాణాత్మకమైన దృష్టితో బాధ్యతాయుత ప్రతిపక్షంగా పని చేస్తుందని కేరళ ప్రజలకు మేము హామీ ఇస్తున్నాము

"ప్రజల పక్షమేనని ప్రభుత్వం తీసుకొనే చలర్య వన్నిటినీ కమ్యూనిస్టు పార్టీ హృదయ పూర్వకంగా బలపరుస్తుందని స్పష్టం చేస్తున్నాము"

వైద్య కళాశాలలో సీట్ల సంఖ్య పెంపుదల

హైద్రాబాద్, ఫిబ్రవరి 5

గుంటూరు, కర్నూలు, హైద్రాబాదు ప్రభుత్వవైద్య కళాశాల్లోని సీట్ల సంఖ్యపెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది గుంటూరు కళాశాలలో 130 నుండి 150 కి, కర్నూలు కళాశాలలో 75 నుండి నూటికి, హైద్రాబాదులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో 75 నుండి నూటికి సీట్ల సంఖ్య పెంచుతారు

మధ్యరకం పరిశ్రమల స్థాపనకు అవకాశం

రు 10 లక్షల పెట్టుబడి, 100 మంది కార్మికులు మించనిపరిశ్రమలకులైసెన్సుఅక్కరలేదనిప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

వందమంది కార్మికులు, రు 10 లక్షల పెట్టుబడి మించని పారిశ్రామిక కేంద్రాలను లైసెన్సు అక్కరలేకుండా యథేచ్ఛగా నెలకొల్పుకోవచ్చునని నేడు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖవారు ప్రకటించారు

లఘు పరిశ్రమలను, మధ్యరకం పరిశ్రమలను ప్రోత్సహించడానికే, ఈ చర్య ఉద్దేశించబడిందని ఈ ప్రకటనలో తెలియ జేశారు ప్రస్తుతం ఉన్న పారిశ్రామికకేంద్రాలను విస్తృతపర్చినపుడు లేదా కొత్త పరిశ్రమలను స్థాపించి నప్పుడు కూడా ఈసూత్రం వర్తిస్తుందనీ, లైసెన్సు మంజూరు పేరుతో అనవసర జాప్యం కలగకుండా చేయడానికే ఈ చర్య తీసుకున్నామనీ తెలిపారు రు 10 లక్షల పెట్టుబడిలో పుడబ్బుతో పరిశ్రమలను స్థాపించగోరే వారికి ఇతర దేశాలనుండి యంత్రాలను కాని, ముడిసరుకులనుగాని, కావలిస్తే అవి లఘుపరిశ్రమలైతే మినహా, మిగిలిన సందర్భాలలో కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వంలో అభివృద్ధి శాఖకు ప్రాయోలఘు పరిశ్రమల విషయంలో రాష్ట్ర పరిశ్రమల డైరెక్టరుకు, లేదా లఘు పరిశ్రమల అభివృద్ధి శాఖ కమిషనరుకు ప్రాయాలి

పశ్చిమ బెర్లిన్ భవితవ్యం ఐసెన్ హోవర్ బెదరింపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 3

సోవియట్ యూనియన్ గనుక పశ్చిమ బెర్లిన్‌ను పశ్చిమదేశాల నుండి వేరుచేసి, తూర్పు జర్మనీతో ఏకపక్షంగా శాంతి సంధిని కుదుర్చుకున్నట్లయితే, అది అతి తీవ్రమైన పరిస్థితికి దారితీయగలదని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక పత్రికా గోష్ఠిలో చెప్పాడు

ఇటీవల సోవియట్ ప్రధానికృశ్చేవ్ బెర్లిన్ సమస్యపై చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించుచునగా ఐసెన్‌హోవర్ పైవిధంగా చెప్పాడు

గత నెల 14 న కృశ్చేవ్ ఒకసభలో ప్రసంగిస్తూ, తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతిసంధిని కుదుర్చుకోవడానికి పశ్చిమ రాజ్యాలు అంగీకరించకపోతే, సోవియట్ యూనియన్ తనంత తానుగా తూర్పు జర్మనీతో అటువంటి సంధిని కుదుర్చుకోవడం అవసరమని చెప్పాడు

దానిపై ఐసెన్‌హోవర్ మాట్లాడుతూ, కాంగ్రెషనల్ కార్యక్రమంలో కృశ్చేవ్, తమ కలసివీర్చరచుకున్న అభిప్రాయాన్ని ఈ ప్రకటన ఉల్లంఘిస్తోందని అన్నారు

అణ్వస్త్రపరీక్షల నిషేధం మంచిదని ఐక్

వాషింగ్టన్, ఫిబ్రవరి 3

అణ్వస్త్రపరీక్షల నిషేధంవిషయమై జెనీవాలో జరుగుతూన్న సంప్రతింపులు జయప్రదమయే అవకాశాలు కొద్దో గొప్పో ఉన్నంతకాలమూ అమెరికా ప్రతినిధులను అక్కడ ఉంచడానికి తాము సిద్ధమే అని ఐసెన్‌హోవర్ నేడు పత్రికాగోష్ఠిలో అన్నారు

అణ్వాయుధాలు తక్కిన దేశాలకు కూడా విస్తరించగల అవకాశాలను గూర్చి ఆలోచనా పరులైన ప్రతి ఒక్కరూ ఆందోళన చెందుతున్నారనీ, అందరికీ విశ్వాసపాత్రంగా అణ్వాయుధ పరీక్షల నిషేధం గనుక అమలులోకి వస్తే చాలా బాగుంటుందనీ, దానిలో అణ్వాయుధాలు ఇతరదేశాలకు విస్తరించే అవకాశం లేకుండా పోతుందనీ ఆయన అన్నారు

పత్రికా గోష్ఠిలో చెప్పాడు జోసెఫ్ ఆత్మహత్య చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే

"ఈ దురదృష్టకర సంఘటన" గూర్చి వచ్చేవారం పార్లమెంటు సమావేశంలో పూర్తి ప్రకటన చేస్తానని కూడా ఆయన అన్నారు

"పార్టీ కేంద్ర నిర్ణయానికి బద్ధులమౌతాం"

కేరళ పి. ఎస్ పి. కార్యవర్గ నిర్ణయం

ఎర్నాకుళం, ఫిబ్రవరి 4

కేరళ ఎన్నికలు పూర్తి అయిన పిమ్మట రాష్ట్రంలో పరిస్థితిని గురించి నాల్గు గంటలపాటు రాష్ట్రప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం చర్చించి రాబోవు శాసనసభలో తమపార్టీ విధానం, నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తాము తీసుకొనవలసిన వైఖరి మున్నగు విషయాలమీద ఢిల్లీలో సమావేశం కాబోతున్న తమ పార్టీ జాతీయ కార్యవర్గ నిర్ణయానికిబద్ధులై వుండాలని నిశ్చయించారు

ఈ సమావేశానికి రాష్ట్ర పి ఎస్ పి ఛైర్మన్ అయిన శ్రీ పట్టంతాను పిళ్లై అధ్యక్షత వహించారు ఢిల్లీలో ఫిబ్రవరి 8 వ తేదీన ఎ యస్ ఎ జాతీయ కార్యవర్గం సమావేశమవుతున్నది దానికి శ్రీ పట్టం పోతున్నారు

డాక్టర్ జోసెఫ్ కుటుంబానికి శ్రీ పాటిల్ ద్వారా విరాళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ జోసెఫ్ కుటుంబానికి సహాయంగా తను 25 వేల రూపాయలు వసూలు చేశానని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడొక పత్రికా గోష్ఠిలో చెప్పారు జోసెఫ్ ఆత్మహత్య చేసుకున్న సంగతి పాఠకులకు విదితమే

"ఈ దురదృష్టకర సంఘటన" గూర్చి వచ్చేవారం పార్లమెంటు సమావేశంలో పూర్తి ప్రకటన చేస్తానని కూడా ఆయన అన్నారు

కేరళలో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు

మొత్తం స్థానాలు 126, ఓటర్లు 80,38,262
పోలయిన ఓట్లు 81,93 127 ×

పార్టీలు	పోటీచేసిన స్థానాలు	గెల్చిన స్థానాలు	పోలయిన ఓట్లు
కాంగ్రెస్	80	63	27,91,294
పి యస్ పి	83	20	11,46,029
ముస్లిలీగ్	12	11	3,99,925
కమ్యూనిస్టు	102	26	29,75,259
కమ్యూనిస్టు బలపరచిన స్వతంత్రులు	23	3	5 74,877
ఆర్ యస్ పి	18	1	1,06,137
కేరళ సోషలిస్టుపార్టీ	14	—	5 938
లోహియా సోషలిస్టు	4	—	21,294
జనసంఘం	3	—	5,277
స్వతంత్రులు	19 *	2	77,725

× ద్విసభ్య నియోజకవర్గంలో ఒక్కొక్క ఓటరుకు రెండు ఓట్లుంటాయని పాఠకులు గుర్తించాలి మొత్తం పోలయిన ఓట్లలో రద్దయిన 89,369 ఓట్లుకూడా చేరాయి

* ఈ 19 మంది స్వతంత్రులలో కర్ణాటక సమితి అభ్యర్థులు కూడా చేర్చబడ్డారు

కేరళ కాంగ్రెస్ కమిటీ సమావేశం

క్విలన్, ఫిబ్రవరి 5

ఎన్నికలఅనంతరం పరిస్థితిని చర్చించడానికై కేరళప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ఫిబ్రవరి 7వతేదీన సమావేశమవుతుందని కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ నేడు వెల్లడించారు

శ్రీ శంకర్ నేడు ఫోనులో ఢిల్లీలోవున్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డితో మాట్లాడిన పిదప ఈ ప్రకటన చేశారు

మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఈ సమావేశంలో పాల్గొనడానికై వస్తున్నారనికూడా శ్రీ శంకర్ అన్నారు

తిరువనంతపురంలో చర్చలు ముగించుకొని, కాంగ్రెసు నాయకులు, మంత్రివర్గనిర్మాణసమస్యపై కాంగ్రెస్ అగ్రనాయకులతో చర్చించడానికై ఢిల్లీ వెడతారని తెలుస్తోంది.

పి యస్ పి నాయకుడుగా పట్టంథానుపిళ్లై ఎన్నిక

ఎర్నాకుళం, ఫిబ్రవరి 5

కొత్త కేరళ శాసనసభలో పి యస్ పి శాసనసభా పార్టీ నాయకుడుగా శ్రీ పట్టంథానుపిళ్లై ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

కొత్తగా ఎన్నికయిన పి యస్ పి సభ్యులు 20 మంది నేడుదయం నాయకుని ఎన్నికకై సమావేశమయ్యారు

కేరళ లీగ్ నాయకుని ప్రకటన

ఎర్నాకుళం, ఫిబ్రవరి 5

కాంగ్రెస్ కూటమి గెల్వడానికి తోడ్పడిన ఐక్యత ఇకముందుకూడా కొనసాగుతుందనే విశ్వాసం తనకున్నదని కేరళ ముస్లింలీగ్ కార్యదర్శి శ్రీ కె యం సీతిసాహెబ్ నేడు ప్రకటించారు శ్రీ సీతిసాహెబ్ ఈ దఫా కేరళ శాసనసభకు ఎన్నికయ్యారు

కేరళ ఎన్నికల ఫలితాలు దేవీకుళం ద్విసభ్య నియోజకవర్గం

కొట్టాయం, ఫిబ్రవరి 4

కేరళ ఎన్నికలలో కట్టకడపటి లెక్కించిన దేవీకుళం ద్విసభ్య నియోజకవర్గం ఓట్లలో శ్రీ ఎం సుందరం (కమ్యూనిస్టు), శ్రీ టి మురుగేశన్ (కాంగ్రెసు) ఎన్నికయినట్లు ప్రకటించారు

శ్రీ ఎం సుందరం (జనరల్) 72,801
శ్రీ టి మురుగేశన్ (రిజర్వు) 75,141
శ్రీమతి రోశమ్మ పున్నూస్ (కమ్యూ) 71,936
శ్రీ ఎ సుబ్బయ్య (ఎ యస్ పి) 71,861
శ్రీ డి ఆంథోని (ఆర్ యస్ పి) 4,198
శ్రీ చుడలముత్తు (స్వ) 1642
శ్రీ కరనవార్ (స్వ) 1028
శ్రీ గణపతి (స్వ) 818

పూర్వం శాసనసభలో జనరల్ స్థానానికి శ్రీమతి రోశమ్మపున్నూస్ రిజర్వుస్థానానికి శ్రీ గణపతి (కాంగ్రెస్) ఎన్నికైనారు ఈ ఎన్నికలలో పోటీచేసుకు కొద్దిరోజులు ముందుగా ఈసారి స్వతంత్రుడుగా నిలబడిన శ్రీ గణపతి శ్రీ చుడలముత్తు (స్వ) తమ అభ్యర్థిత్వాలను కాంగ్రెసుకు అనుకూలంగా ఉపసంహరించుకొన్నారు ఈ సారి కూడ యీ నియోజకవర్గంలో జనరల్ స్థానం కమ్యూనిస్టుపార్టీకి, రిజర్వు స్థానం కాంగ్రెసుకు వచ్చాయి

ఇక్కడ జనరల్ స్థానానికి శ్రీమతి రోశమ్మ పున్నూస్ (కమ్యూ), కాంగ్రెస్ కూటమితరఫున ఎ సుబ్బయ్య (పి యస్ ఎ) పోటీచేశారు కాని వీరికన్న రిజర్వు అభ్యర్థులకు ఎక్కువ వోట్లు వచ్చినందున ఒకరిని జనరల్ స్థానంలో డిక్లేర్ చేశారు కాంగ్రెస్ కూటమి అభ్యర్థి (జనరల్) కన్న శ్రీమతి పున్నూసుకు 575 వోట్లు ఎక్కువ వచ్చాయి.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కేరళలో ఒక కూటమిగా ఏర్పడిన కాంగ్రెసు, పి యస్ పి, ముస్లింలీగు నాయకులతో యీ ఎన్నికల అనంతరం పరిస్థితిని గురించి చర్చించి, నూతన మంత్రివర్గం ఏర్పాటును గురించి సమాలోచించడానికై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు శ్రీయుత ఎస్ ఢేబరును నియమించింది

శ్రీ ఢేబరు రేపు బయలుదేరి తిరువనంతపురం వెళుతున్నారు

నేడిక్కడ రెండు గంటలపాటు సమావేశమైన యీ బోర్డు కేరళ స్థితిగతులను పరిశీలించింది తిరిగి ఫిబ్రవరి 9 వ తేదీన సమావేశమై కేరళలో నూతన మంత్రివర్గ ఏర్పాటునుగురించి ఒక నిర్ణయం తీసుకొంటారని తెలుస్తోంది అప్పటికి శ్రీ ఢేబరు కేరళలో జరిపిన చర్చలు గూడ ఉపయోగపడతాయి

ఈ బోర్డు సమావేశానంతరం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ, కేరళపైన ఎమర్జెన్సీ జరిపామనీ, దాని ఎక్కువ నిర్ణయమంటూ యింకా యేమీ తీసుకోలేదనీ చెప్పారు తిరిగి తమ పార్లమెంటరీబోర్డు ఫిబ్రవరి 9, 10 తేదీలలో సమావేశమైనపుడు అలాంటి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు తాను ఇదివరకు చెప్పినట్లు కేరళలో తమ కూటమి విశ్వసనీయ శాసనసభ నడపవలసిందేనని శ్రీ సంజీవరెడ్డి పునరుద్ఘాటించారు

అక్కడ మూడు పక్షాలతో కలిసి మంత్రివర్గం ఏర్పరచడం జరుగుతుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానమివ్వలేదు

ఈసమావేశానికి ప్రధానిసెహ్రూ, హోం మంత్రి శ్రీ పంత్, మొరార్జీ దేశాయి, యు ఎన్ ఢేబర్, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ జగజీవన్‌రామ్‌లు హాజరైనారు

ఈ బోర్డు తిరిగి సమావేశమైనప్పుడు కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడుశ్రీశంకర్‌ను కూడ ఢిల్లీకి ఎలిపించనున్నారు

వికారి సంవత్సర మాఘ
శుద్ధ నవమి ఉ 11-23
కృత్తిక ఉ 9-26

విశాలాంధ్ర

శనివారం 6 2.1960

ఆహార ధరలు

కొత్త ధాన్యం సన్నాలు బస్తా రు 26, ముతకలు రు 25, బియ్యం సన్నాలు రు 62, ముతకలు రు 57 లు అమ్ముతున్నాయి

పంటు చేతికొచ్చిన కొత్త రోజుల్లోనే ధరలిలా మండుతూంటే మున్ముందు ఇంకెంత గడ్డుగా వుంటవో?

కారణం ఏమైనా కానీయండి! ఈ పెరుగుదలవల్ల పేద, మధ్యతరగతి ప్రజలు పడరాని ఇడుములు పడుతున్నారు ధరల్ని తగ్గించడం కోసం చట్టా వ్యాపారాన్ని అరికట్టాలనీ, ప్రభుత్వమే ధాన్య వ్యాపారం చేయాలనీ, చౌకడిపోలు పెట్టి సరసమైన ధరలకు ఆహార ధాన్యాలు అందించాలనీ చాలకాలంనుంచి ఆందోళన జరుగుతోంది

ఇవన్నీ అవసరమేనని సూత్రప్రాయంగా ప్రభుత్వం కూడా అంగీకరించింది తానే ఆహార ధాన్యాల వ్యాపారం చేస్తానంది ధాన్యం నిల్వలు పెట్టుకొని చౌకడిపోలు పెడతానంది. కాని ఆచరణ మృగ్యం అదేమని నిగ్గదీస్తే రాష్ట్రం మీద కేంద్రమూ, కేంద్రం మీద రాష్ట్రమూ తప్పులెన్నుకొని తప్పించుకు తిరగటంతప్పితే క్రియ శూన్యం

దానితో నిరుడంతా మార్కెటుకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి ఈ యేడు మళ్ళీ ఆ ఛాయలే — అంతకంటే పెద్ద యెత్తున — ఆవృత్తమవుతున్నాయి

"6 లక్షల టన్నులు సేకరించి 2 లక్షలు రాష్ట్రంలో అట్టిపెట్టుకొని మిగతాదంతా యిస్తామన్నా కేంద్రంఅందుకుఒప్పుకోవటంలేదు మేమేమి చేయం?" అంటున్నారు కొత్త ఆహార మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు

పోనీ కేంద్రమే కొని నిల్వ చేసి, మన అవసరాలకు సరిపడా ఎంతో ఒకంత ఇస్తుందేమోననుకుంటే, నిరుటి పంటలో నే అనుకున్నంత సేకరించలేకపోయింది

రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా జాగ్రత్తపడిందా అంటే లక్ష టన్నులు బఫర్ స్టాక్ పెడతానని చెప్పి, పదివేలు కూడా నిల్వ చేయలేకపోయింది నిరుటిమాటుంన్నీ 'కృష్ణార్పణం' కాగా, మళ్ళీ ఈ ఏడు 50 వేల టన్నులు నిల్వ చేస్తామంటున్నారు కొత్త ధాన్యం మార్కెట్‌లోకి వచ్చేస్తున్నా ఇంతవరకు క్రియలేదు

'అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ యస్ కె పాటిల్, అమెరికా నుంచీ, బర్మా నుంచీ 50 లక్షల టన్నులు ధాన్యం తెచ్చి బఫర్ స్టాక్ పెడతామంటూ, దేశంలోఉన్న వాటినికూడా కొనకుండా, స్టేట్ ట్రేడింగ్‌కు ఉద్వాసన చెప్పించాలని చూస్తున్నారు

మొత్తంమీద ఉభయ ప్రభుత్వాలూ మాటలతో కాలం వెళ్ళబుచ్చటం మినహా, తమ నిర్లక్ష్యానికి, పరోక్షంగా ప్రజానీకం ఎంత పణం చెల్లించవలసి వస్తోందో, బీదా సాదా అర్థాకలితో ఎలా అలమటించవలసి వస్తోందో ఇసుమంతకూడా గమనిస్తున్నట్లు లేదు

ఇప్పటికే నోట్ల ముమ్మరం ఎక్కువయింది కొద్దో గొప్పో జాతీయాదాయం పెరుగుతున్నా, అందులో ప్రజాసామాన్యానికి న్యాయమైన వాటా రావటంలేదు ఫలితంగా ప్రతి వస్తువుకూ ధరలు పెరిగి ప్రజల ఆర్థికస్థితి అధ్వాన్నమౌతోంది దీనికి విరుగుడు చూడకపోతే సామాన్య మానవుని బ్రతుకు మరింత దుర్భరమవటం నిశ్చయం

రాష్ట్రావసరాలకు తగ్గట్టు ఇప్పుడే బియ్యం నిల్వ చేయటం, విరివిగా చౌకడిపోలు పెట్టి సరసమైన ధరలకు అమ్మించటం కనీస కర్తవ్యం ఇదొక్కటే కాస్తోకూస్తో ప్రజలకు ఉసులుబాటు కలిగించే మార్గం "చేతులు కాలినతర్వాత ఆకుల కోసం" వెదక్కుండా, ప్రభుత్వం తక్షణం తదనుగుణమైన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం

తాత్కాలిక కలతలేవి ఉన్నా ఆసియాదేశాలమైత్రిఅభేద్యం

చైనా విదేశాంగమంత్రి చెన్-యీఉద్ఘాటన

పెకింగ్, ఫిబ్రవరి 4

"కొన్ని ఆసియా దేశాల మధ్య ఏర్పడిన సమస్యలను న్యాయంగాను, హేతుబద్ధంగాను, పరిష్కరించుకోవచ్చునేది చైనా-బర్మా సరిహద్దు ఒడంబడికను బట్టీ, నిరాక్రమణ సంధినిబట్టీ స్పష్టమవుతున్నద"ని చైనా విదేశాంగమంత్రిచెన్-యీ నేడన్నారు

సింహళ జాతీయ దినోత్సవం సందర్భంలో పెకింగ్‌లోని సింహళ రాయబార కార్యాలయంలోజరిగిన విందులో ప్రసంగిస్తూ చెన్-యీ అలాఅన్నారు

'అయితే, సమస్యలను ఈవిధంగా పరిష్కరించుకోడానికి ఉభయదేశాలు స్నేహవాంఛతో, వ్యవహరించడమూ, శాంతియుత సంప్రతింపుల పద్ధతిని కొనసాగటంఅనుసరించాలనే పట్టుదలా, అవసరం

"కొన్ని ఆసియా దేశాల పరస్పర సంబంధాలలో తాత్కాలిక కలతలేవో పొడచూపినప్పటికి, ఆయా దేశాల ప్రజలమధ్య మైత్రిని భగ్నం చేయగల శక్తి ఈ ప్రపంచంలో ఏదీలేదనేది స్పష్టం

శాంతియుత సహజీవన పంచశీలాలు, బాండుంగ్ దృక్పథమూ-ఈ రెండూకూడా, తాత్కాలికంగా కమ్ముకున్న కారుమేఘాలను చీల్చుకొని దేదీప్యమానంగా ప్రకాశించగలవనేడి మాదృఢవిశ్వాసం ఆసియాప్రజల సంఘీభావం కాలం గడచినకొద్దీ నిలదొక్కుకొని, రోజురోజుకు మరింత బలపడగలదనికూడా మా గట్టినమ్మకం" అని చెన్ యీ అన్నారు

చౌంకైషేక్ ప్రభుత్వం కరపత్రాలపై నిషేధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

చౌంకైషేక్ ప్రభుత్వ కరపత్రాలు కాని, ఆ ప్రభుత్వం జారీచేసిన ఇతర పత్రాలేవీకాని భారతదేశంలోనికి తీసుకొని రాకూడదని కేంద్ర ప్రభుత్వం సముద్ర సుంకాల చట్టంక్రింద ఉత్తర్వు చేసింది ఆ ప్రభుత్వాధికారులు జారీ చేసిన పత్రాలలోని భాగాలను ఉటంకించే కరపత్రాలు మొదలగువాటికి కూడ ఈ నిషేధాజ్ఞ వర్తిస్తుంది

విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

వారణాసి, ఫిబ్రవరి 4

కాశీ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రాధేశ్యాంపైన, 36 మంది విద్యార్థులపైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన కేసులను నేడు ఉపసంహరించుకొన్నారు

గత సంవత్సరం జరిగిన విద్యార్థి ఆందోళనలో వీరు పాల్గొన్నారని ప్రభుత్వం జారీచేసిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఊరేగింపులు మొదలగునవి జరిపారని వీరిపై ప్రభుత్వం కేసు పెట్టింది

శ్రీనగర్‌లో ఫిబ్రవరి 5 వ తేదీ మధ్యాహ్నం 20 నిముషాలసేపు భూమి కంపించింది

గుజరాత్ రాష్ట్రం లోటు 9½ కోట్లని అంచనా

బొంబాయి, ఫిబ్రవరి 3

బొంబాయి రాష్ట్రం ఆస్తి, అప్పు మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల మధ్య పంపిణీచేసే విషయమై నివేదిక సమర్పించేందుకు బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన భట్టాచార్య కమిటీ గుజరాత్‌కు ఏటా 9½ కోట్ల బడ్జెట్ లోటు వుంటుందని అంచనా వేసిందని తెలుస్తున్నది

ఈ బడ్జెట్ లోటును పూడ్చడానికై గుజరాత్ రాష్ట్రానికి ఏటా ఎంతమొత్తం చెల్లించాలనే విషయమై బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్, ఆర్థికమంత్రి శ్రీజీవరాజ్ మెహతా ఒక ఒడంబడిక చేసుకోవడం మంచిదని ఈ కమిటీ సూచించిందని తెలుస్తున్నది

బొంబాయిరాష్ట్రం వగదు నిల్వ 95 కోట్లు ఇందులో 10 కోట్లు గుజరాత్ రాజధాని నిర్మాణానికై తీసివుంచాలని కమిటీ సూచించింగా మిగతా 85 కోట్ల రూపాయలను జనాభా ప్రాతిపదికపై ఉభయ రాష్ట్రాల మధ్య పంచాలి

బొంబాయిరాష్ట్రం మొత్తం అప్పు 240 కోట్లని, ఇందులో గుజరాత్ రాష్ట్రం వాటా 105 కోట్లని కమిటీ అంచనా వేసింది

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికలోని సూచనల ప్రకారం ప్రభుత్వ స్థిరాస్తులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికే అవి చెందాలని కూడా కమిటీ సూచించింది

అదాయానికిమించి ఆస్తివున్న ఉద్యోగి బర్తరఫ్

కలకత్తా, ఫిబ్రవరి 4

లంచాలద్వారా ఆస్తి సంపాదించిన ఒక డిప్టీ అసిస్టెంటు ఉక్కు-ఇనుము కంట్రోలర్‌ను ప్రభుత్వం బర్తరఫ్ చేసింది

ఈ ఉద్యోగి జీతనాతలనుబట్టి చూచినప్పుడు ఈయన సంపాదించిన ఆస్తి చాలా ఎక్కువగా వున్నదనీ, యింత ఆస్తి ఎలాసంపాదించారని సంజాయిషీ అడిగితే ఆయన సంతృప్తికరమైన జవాబు ఇవ్వలేకపోయాడని ప్రభుత్వం ప్రకటించింది

ప్రజలపై లారీఛార్జి చేసినందుకు రాష్ట్రపతి పతకమా?

బెల్గాం మున్సిపాలిటీఅసమ్మతి

బెల్గాం, ఫిబ్రవరి 4

హంచినాల్ గ్రామంలో పన్నుల నిరాకరణ ఉద్యమం జరిగినప్పుడు నిరాయుధులపై లాఠీచార్జీ చేసిన బెల్గాం పోలీసు సూపరింటెండెంటు లూయిస్‌కు రాష్ట్రపతి పోలీసు పతకాన్ని ఇటీవల బహూకరించారు ఇందుకు బెల్గాంమునిసిపాలిటీ అసమ్మతి తెలియజేస్తూ ఒక తీర్మానం చేసింది

924 తులాల దొంగ బంగారం జప్తు

కొల్హాపూర్, ఫిబ్రవరి 4

నిన్న సుమారు లక్ష 28 వేలరూపాయలు ఖరీదుచేసే 924 తులాల దొంగ బంగారాన్ని పోలీసులు జప్తు చేశారు ఈ బంగారం కొందరు గోవా నుండి భారత భూభాగంలోనికి తీసుకొని రావడానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది

50 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వ

ప్రభుత్వంవద్ద ఉంచుతామని కేంద్ర ఆహారశాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రభుత్వంవద్ద ప్రత్యేక అవసరాలనిమిత్తం 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిల్వఉంచ దలిచామనీ, అమెరికా నుండి ఈ సరుకు దిగుమతి చేసుకొనే నిమిత్తం వాషింగ్టన్‌లో ఏప్రిల్ నెలలో తుది సంప్రదింపులు జరుపబోతున్నామనీ కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ నేడు ప్రకటించారు

ఉభయ దేశాలమధ్య దీన్ని గురించి సంభాషణలు జరుగుతున్నాయని ఆయన నేడు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి తృతీయ ప్రణాళిక కాలంలో 1092 కోట్లు పెట్టించడానికి నిశ్చయించినట్లు తెలియజేశారు

ఆహార విషయంలో దేశం స్వయం పోషకం కావడానికి ఉత్పత్తి ప్రమాణాలను పెంచడానికి తాము తయారు చేయనున్న పథకాలను వివరించారు 1965 66 నాటికి ఆహారధాన్యాల 1 కోటి నుండి 1 కోటి 10 లక్షల టన్నులు, చెరకు 92 లక్షలటన్నులు (బెల్లం రూపంలో), నూనెగింజలు 92 లక్షల టన్నులు, పత్తి 78 లక్షల బేళ్ళు, జనపనార 65 లక్షల బేళ్ళు ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లుగా తెలిపారు

ఇంకా ఇలా అన్నారు

"తృతీయ ప్రణాళికకాలంలో వ్యవసాయోత్పత్తి ద్వితీయ ప్రణాళిక కంటె నూటికి 28 6 వంతులు ఎక్కువ అవుతుంది అంటే తృతీయ ప్రణాళికలో ఏడాదికి 5 7% వంతున పెరుగుతుంది మొదటి ప్రణాళికలో 26 80%, ద్వితీయ ప్రణాళికలో 4 0% ఉత్పత్తి పెరిగింది

'సంవత్సరం, సంవత్సరంన్నరలో దేశంలో వివిధ కీలక ప్రాంతాలలో మొత్తం 50 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిల్వచేయడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నాము దొంగ నిల్వదారులు, అధికలాభపరులవద్ద ధాన్యం ధరలను విపరీతంగా పెంచి వేయకుండా, ఈ ప్రభుత్వ నిల్వలను మార్కెట్లోకి అవసరమైనప్పుడు తీసుకొనివస్తూవచ్చి విడుదల చేస్తాం "వివిధ ప్రాంతాలలోగిడ్డంగులనునిర్మించడానికి ఆహారధాన్యాలను నిల్వచేసే ఆలవాట్లు పెంచడానికి 35 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిల్వచేయడానికి అప్పుడే చర్యలు తీసుకున్నాము ప్రస్తుతం 13 లక్షల టన్నులు నిల్వచేయడానికి ప్రభుత్వ గిడ్డంగులు ఉన్నాయి

ఏడు రాష్ట్రాలలోని ఏడు జిల్లాల్లో నిర్ణీత ప్రాంతాలను తీసుకొని అక్కడ వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి పథకాలు తయారుచేస్తున్నారు ఈ పథకాలకు కావలసిన డబ్బును పోర్డు సంస్థవారు యిస్తారు పశ్చిమ జర్మనీనుండికూడా ఇందుకు సహాయం తీసుకోదలచాము తంజావూరు (మద్రాసు) పశ్చిమ గోదావరి(ఆంధ్ర) రాయపూర్ (మధ్యప్రదేశ్) అలిఘర్ (ఉత్తరప్రదేశ్) మహబాద్ (బీహారు) పాలి (రాజస్థాన్) లాధియానా (పంజాబు) జిల్లాలను ఈ అధికోత్పత్తి కార్యక్రమానికి తీసుకుంటాము ఎకరానికి అయిదువణుగుల చొప్పున అదనంగా ధాన్యం పండించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది ఈ ప్రాంతాలన్నింటితో కలుపుకొని 22 లక్షల 7 వేల టన్నులు అదనంగా పండుతుంది ఇందుకు రు 9 కోట్ల 90 లక్షలు అవుతుంది

ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలను అధికోత్పత్తి ద్వారానే సాధించదలిచాము భారతదేశంలోఉన్న భూమిలో నూటికి 41 శాతం భూమి ఇంతవరకు వినియోగంలోకి వచ్చింది ప్రస్తుతం ఎకరానికి సగటున టన్నులో మూడవవంతు మాత్రమే పండుతోంది కాని ఇతరదేశాల్లో ఎకరానికి రెండు టన్నులు చొప్పున పండుతోంది అందుచేత ముమ్మరంగా సాగుచేయడం ద్వారా ఎక్కువ పండించే అవకాశం ఉంది

ప్రభుత్వం నిల్వచేసే 50 లక్షల టన్నుల ఆహారధాన్యాల్లో 35 లక్షల టన్నులు గోధుమ, 15 లక్షల టన్నుల బియ్యం ఉంటాయి అయిదారు సంవత్సరాల కాలం దిగుమతుల ద్వారా ఇదే స్థాయిలో నిల్వలను ఉంచుతాము అమెరికా "పబ్లిక్ లా 480' క్రింద ఇప్పటికప్పుడే బియ్యం దిగుమతి చేసుకుంటున్నాం అమెరికా నుండి ఇంకా ఎక్కువ దిగుమతి చేసుకోడానికి మేము యత్నిస్తున్నాము

"10 లక్షలటన్నుల సల్ఫేట్ ఎరువులను కూడా అమెరికా నుండి దిగుమతి చేయదలచాము పైరాటేలు యూరియా న్యూస అమ్మోనియా సల్ఫేట్ మొదలైన ఎరువులను తయారుచేయడానికి అనుమతి యివ్వదలచాము ప్రభుత్వరంగంలో ఉన్న సింధ్రీ, నంగల్, తాంబె ఎరువుల ఫ్యాక్టరీలఉత్పత్తితో బాటు ప్రైవేటు రంగంలో ఉత్పత్తి కూడా కలుపుకుంటే దేశ అవసరాలకు చాలావరకూ తీరతాయి"

సహారా ఎడారిలో తన అణ్వస్త్ర పరీక్షను కొనసాగించడానికే ఫ్రెంచి ప్రభుత్వం మొండిగా నిర్ణయించుకోవడంపట్ల ఆసియా-ఆఫ్రికా గ్రూపు ఆందోళన తెలిపింది

లంచగొండి పంజాబు కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని ప్రతిపక్ష నాయకుని వినతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

పంజాబు రాష్ట్రంలో రాష్ట్రపతి వెంటనే జోక్యం కల్గించుకోవాలని కోరుతూ పంజాబ్ విధానసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామశర్మ నేడు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు ఒక మెమొరాండం సమర్పించారు

అత్యున్నత స్థాయిలో లంచగొండితనం, అవినీతి విచ్చలవిడిగా రాజ్యం చేస్తున్నాయనీ, అందుచేత దీనిని విచారించడానికి అత్యున్నత స్థాయిలో ఒక కమిటీని నియమించాలనీ శ్రీరామశర్మ కోరారు ఈనాటి పంజాబు పరిస్థితులకు రాష్ట్రపతి పాలన ఒక్కటే విరుగుడు అన్నారు

శాసనసభా కాంగ్రెసు పార్టీ సమావేశం

చండీఘర్, ఫిబ్రవరి 4

167 సభ్యులుగల రాష్ట్రశాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశం ఫిబ్రవరి 15 వ తేదీన ఇక్కడ జరుగనున్నది తిరుగుబాటు చేసిన సభ్యులపై చర్య తీసుకొనే విషయం ఈ సమావేశంలో ఆలోచిస్తారు తిరుగుబాటు దారుల చర్యలు కాంగ్రెస్‌కు చాలా హాని కల్గించేటట్టు, విచ్ఛిన్నశక్తులను కులమత శక్తులను బలపరచేటట్టు ఉన్నాయని చీఫ్ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ రాజశర్మ అన్నారు

రాష్ట్రంలో పరిస్థితులు ఎప్పుడు మామూలు స్థితికివస్తే అప్పుడు ఏవో రాజకీయ, ముఠా వివాదాలు రేపేడుతున్నారని ఆరోపించారు ఇటువంటి పరిస్థితులు సహించడం కష్టమవుతున్నారు

కొంతమంది తిరుగుబాటు కాంగ్రెస్ శాసనసభ్యులు యిచ్చిన ఉపన్యాసాలను పరిశీలించడానికి కమిటీని నియమించామనీ ఈ కమిటీ నివేదికను సమావేశంలో చర్చించనున్నామనీ తెలియజేశారు

కులమత శక్తులను, విచ్ఛిన్నశక్తులను ప్రోత్సహిస్తున్నట్లుచేసిన ఆరోపణలను విమర్శించవలసిందని అడుగగా శ్రీ రాజశర్మ ఇలా అన్నారు

"ఈ తిరుగుబాటుదారులలో కొందరు పంజాబీ సుభ ఉద్యమాన్ని బలపర్చుతున్నారు మరికొందరు హరియాన ప్రాంతాన్ని విడదీయాలనే ఉద్యమాన్ని బలపరుస్తున్నారు ఇది పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించటమే అవుతుంది"

తిరుగుబాటుదారులు 20 మంది మాత్రమే ఉన్నారనీ, పంజాబు శాసనమండలికి 17 సీట్లకు, రాజ్యసభకు రాల్గు సీట్లకు జరుగవలసిన ఉపఎన్నికలలో తమ అనుయాయులకు, కాంగ్రెస్ టిక్కెట్లు సంపాదించడమే వీరి ఆందోళనకు అసలు కారణమనీ అన్నారు

మంత్రివర్గంపై శాసనసభ పార్టీకి పూర్తివిశ్వాసం ఉందన్నారు తిరుగుబాటు కాంగ్రెస్ సభ్యుల చర్యలగురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి దృష్టికి తీసుకురాదలిచామని శ్రీ రాజశర్మ అన్నారు చండీఘర్, అమృతసర్, లూధియానా మొదలైన చోట్ల తిరుగుబాటుదార్లు జరిపిన సమావేశాలు కాంగ్రెసును బలహీనపరుస్తాయనీ, పార్టీలో క్రమశిక్షణను కూడా బలహీనపరుస్తాయనీ అన్నారు

మధ్యతరగతుల ఇళ్లకై కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 4

మధ్యతరగతి ప్రజల ఇళ్ళ నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వం 1959 60 వ సంవత్సరానికి మరికొంత మొత్తం మంజూరు చేసింది

18 రాష్ట్రాలకు కలసి మంజూరు చేసిన మొత్తం 235 లక్షల 85 వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరానికి 75 లక్షలు కోరగా, మొదట 18 లక్షల 75 వేలు మంజూరు చేసి మిగతా 56 లక్షల 25 వేలు ఇప్పుడు మంజూరు చేసింది

ఈ మొత్తాలు, నెలకు రు వందల నుండి వెయ్యి రూపాయలు ఆదాయం వచ్చే వారు ఇళ్ళు కట్టుకొనేందుకై వారికి అప్పుగా ఇస్తారు ఈ అప్పుపై 5½ శాతం వడ్డీ వసూలుచేస్తారు అప్పు వడ్డీ కలిసి 25 కంతులలో తిరిగి చెల్లించవలసివుంటుంది

కేంద్ర ప్రభుత్వంచే పంచదార విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

కేంద్రప్రభుత్వం 75 వేల టన్నుల పంచదారను విడుదల చేయడానికి నిర్ణయించింది యు ఎ ఉత్తర బీహారు, పంజాబు రాష్ట్రాలలోని ఫ్యాక్టరీల నుండి పంచదార సరాసరి అమ్మకం ఇక ఉండదనీ, ఫ్యాక్టరీలలో పనిచేసే వారి నిమిత్తం కొద్ది పంచదార యివ్వబడుతుందని తెలియజేశారు

బ్యాంకు ఉద్యోగుల కోర్కెల దినం

కోయంబత్తూరులో 400 మందిప్రదర్శనం

కోయంబత్తూర్, ఫిబ్రవరి 5

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల కోర్కెలదినం సందర్భంలో కోయంబత్తూర్‌లో 400 మంది ఉద్యోగులు నేటి ఉదయం పట్టణంలోని ప్రధాన బ్యాంకుల ఎదుటప్రదర్శనం జరిపారు ప్రదర్శన అనంతరం ఉద్యోగులందరూ ఎర్ర బ్యాడ్జీలను ధరించి తమ పనులకు వెళ్ళారు

ట్రిబ్యునల్ కాకుండా వేరే యంత్రాంగంద్వారా వివాదాల పరిష్కారం, తాత్కాలిక సహాయం 25రూపాయలకు తగ్గకుండా నూటికి, 25 వంతుల వేతనం హెచ్చింపు ఇంతవరకు నిల్చిపోయిన వివాదాల పరిష్కారం, బ్యాంకు ఉద్యోగుల వివాదాల్లో కేంద్ర ఆర్థికశాఖ జోక్యం కల్గించుకోకుండా ఉండడం మొదలైనవి వీరి కోర్కెలు

అఖిల భారత సంఘ కార్యదర్శి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 4

అధికారులకు సమర్పించిన తమ కోర్కెలను బలపరుచుతూ అఖిలభారత బ్యాంకు ఉద్యోగులసంఘం ఫిబ్రవరి 5 వ తేదీన కోర్కెలదినం జరుపుతుంది బ్యాంకు ఉద్యోగులు శాస్త్రి ఎవార్డును ఏప్రిల్‌లో అంతం చేసి మేనేజిమెంటుకు తమ కోర్కెలను తిరిగి తెలియజేశారనీ, ఈ కోర్కెలు 16 వ భారత లేబరు కాన్ఫరెన్సులో అంగీకృత సూత్రాల ప్రకారం తయారు చేయబడినవనీ, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి తెలియజేశారు

"15వలేబర్ కాన్ఫరెన్సులోబ్యాంకు ఉద్యోగుల జాతీయ సంఘం, అఖిల భారతబ్యాంక్ ఉద్యోగులసంఘంఆహ్వానంపై వెళ్లి పాల్గొన్నాయి అక్కడ జరిగిన ఒప్పందాన్ని గౌరవించాయి ఈ ఒప్పందంలో సంతకాలు చేసిన భారతప్రభుత్వం, బ్యాంకర్లు ఈఒప్పందాన్ని గౌరవించలేదు అందుచేత ఈనాటి వివాదం ఏర్పడింది అందుచే ఉద్యోగులందరూ బ్యాడ్జీలను ధరించి దేశవ్యాప్తంగా అసమ్మతి తెలియజేస్తున్నారు" అని కార్యదర్శి తెలిపారు

అమ్మకంపన్ను చట్టం ప్రభుత్వ హామీలకు వర్తక సంఘాల కార్యదర్శి హర్షం

హైద్రాబాద్, ఫిబ్రవరి 4

ఆంధ్ర ప్రభుత్వ అమ్మకం పన్ను చట్ట సవరణలకు సంబంధించి, వర్తకులు వెలిబుచ్చిన న్యాయమైన కోర్కెలను, విమర్శను పరిశీలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చినందుకు జంటనగరాలలోని వర్తక సంఘాల యూనియన్ కార్యదర్శి శ్రీ తారాచంద్ అగర్వాలా హర్షం వెలిబుచ్చారు

సలహాసంఘ పరిశీలనకై అమ్మకం పన్ను సవరణలను పంపడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు కూడా ఆయన సంతోషం వెలిబుచ్చారు (వి వి)

కమ్యూనిస్టు దేశాలలో జీవనస్థాయి

ప్రపంచంలో అత్యున్నతస్థాయికితేగలపరిస్థితులు నేడున్నవని మాస్కో సమావేశం ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 4

యూరప్‌లోని కమ్యూనిస్టుదేశాల శ్రామిక ప్రజానీకానికి ప్రపంచం అంతటిలోకీ అత్యున్నత జీవనస్థాయిని చేకూర్చడం అనేదే ఆ దేశాల ప్రధాన కర్తవ్యమనీ, ఆ దేశాలతో ఉత్పత్తివిషయంలోనూ, కార్మికుల ఉత్పాదకశక్తివిషయంలోనూ ఇప్పటికే సాధించిన పెరుగుదల దృష్ట్యా ఈ ప్రధాన కర్తవ్యాన్ని నెరవేర్చేందుకు అవసరమయిన పరిస్థితులు ఇప్పుడున్నాయనీ, తూర్పు యూరప్ కమ్యూనిస్టు దేశాల అగ్రనాయకుల సమావేశంలో స్పష్టం చేశారు

వార్సాసంధి రాజ్యాల రాజకీయ సమాలోచనా సమితి సమావేశానికి ముందు రెండురోజులు ఈ సమావేశం జరిగింది ప్రధానంగా వ్యవసాయ సమస్యలను గురించి చర్చించేందుకు జరిగిన ఈ సమావేశంలో, వార్సాసంధి సమావేశంలో పాల్గొన్న వారందరూ పాల్గొన్నారు

ఈ సమావేశం చర్చలను గురించి కూడా నేడొక ప్రకటన వెలువడింది

వ్యవసాయాభివృద్ధిని గురించీ, అందుకు కలవనట్లను పూర్తిగా వినియోగించుకోవడం గురించి, తూర్పు యూరపు దేశాలలో వ్యవసాయాన్ని విస్తృతం చేయడం గురించి, ఈ సమావేశం ఒకరి అనుభవాలను ఒకరు తెలుసుకొని అనేక సమస్యలను సాకల్యంగా చర్చించారని ఈ ప్రకటనలో వివరించారు

వ్యవసాయ విషయాల్లో అనుభవాలను పరస్పరం తెలుసుకోడాన్నీ, పరస్పర సహకారాన్నీ పెంపొందించడమూ, వ్యవసాయ శాస్త్రవేత్తలనూ నిపుణులనూ ఒకరికొకరు పంపుకోవడమూ చాల అవసరమని ఈ ప్రకటనలో నొక్కి చెప్పారు

ప్రస్తుత సమావేశంలో జరిగిన చర్చల ప్రాతిపదికపై, వార్సాసంధి రాజ్యాల పరస్పర ఆర్థిక సహకార సమితి, వ్యవసాయోత్పత్తి, వ్యవసాయిక యంత్రపరికరాల తయారీ, రసాయనిక ఎరువుల ఉత్పత్తి విషయాల్లో నైపుణ్యాన్ని ఇంకా పెంచేందుకుగల అవకాశాలను పరిశీలించాలని ఈ సమావేశం సూచించింది ఈ సందర్భంలో ఆయాదేశాల ప్రయోజనాలనూ, అవకాశాలనూ దృష్టిలో ఉంచుకోవాలని యీసమితిని సమావేశం వారు కోరుతున్నారని ఈ ప్రకటనలో తెలిపారు

జమాబందీకి గైరుహాజరు

మాచెర్ల, ఫిబ్రవరి 4

ఇక్కడ జరుగుతున్న జమాబందీకి గ్రామోద్యోగులు, గ్రామ నౌకరులు ఫిబ్రవరి మూడవ తేదీనుండి గైరుహాజరయ్యారు

చేనేత వారోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 4

సప్తగిరి చేనేత వారోత్సవాల సందర్భంలో ఈ రోజు సాయంత్రం 6 గంటలకు శ్రీ దామెర్ల రమాకాంతరావు, యం యల్ సి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

ఈ ఆరేళ్లలో ఆంధ్రలో 2752 కొత్త పోస్టాఫీసులు

కర్నూలు, ఫిబ్రవరి 5

ఈ 6 సంవత్సరాలలో ఆంధ్రలో 2752 కొత్త పోస్టాఫీసులు స్థాపించామనీ, ఈ సంవత్సర ప్రారంభంలో ఆంధ్రలోవున్న మొత్తం పోస్టాఫీసుల సంఖ్య 6412 అని తంతితపాలాశాఖ ప్రకటించింది

ఆంధ్రసర్కిల్‌లో ఈ 6 సంవత్సరాలలో టెలిఫోన్ ఎక్స్చేంజీలు 4 రెట్లు పెరిగాయి ఇప్పుడున్న టెలిఫోన్ ఎక్స్చేంజీల సంఖ్య 102

మొదటి పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు 2 వేల జనసంఖ్యగల గ్రామాల కన్నింటికీ పోస్టాఫీసులు ఏర్పడ్డాయి ఇప్పటికి మొత్తం జారీచేసిన రేడియో లైసెన్సులు 79 వేలు

టాక్సీ డ్రైవర్లకు జరిమానా

తిరుచూరు, ఫిబ్రవరి 4

ఎన్నికల సమయంలో వెలుపల నుండి కేరళ రాష్ట్రంలోనికి వచ్చిన 11 టాక్సీకార్ల డ్రైవర్లకు తిరుచూరు మేజిస్ట్రేటు తలా 5 వందల జరిమానా విధించి, వారి పర్మిట్లను 3 వారాల పాటు, వారి డ్రైవింగు లైసెన్సులను 4 వారాలపాటు సస్పెండు చేశారు

ఈ కార్లు మైసూరు రాష్ట్రంనుండి కమ్యూనిస్టుపార్టీకి ఎన్నికల ప్రచారంలో తోడ్పడడానికని వచ్చాయని అంటున్నారు

పర్మిట్లలోని నిబంధనలను ఉల్లంఘించాయనే నేరానికి మేజిస్ట్రేటు వీరికి శిక్ష విధించారు

ఆనందబజార్ పత్రిక ఉద్యోగి వివాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ఆనందబజార్ పత్రికలోరిపోర్టరుగా పనిచేస్తూ, తొలగించబడిన పులకేశ్ డే సర్కార్ నుతిరిగి పనిలోనికి తీసుకోవాలని పశ్చిమ బెంగాల్ కండక్ట లేబర్ కోర్టు తీర్పు యిచ్చింది ఈ ఎవార్డుకు వ్యతిరేకంగా యజమానులు చేసుకున్న అప్పీలును దాఖలు చేసుకోడానికి సుప్రీంకోర్టు నేడు అనుమతించింది లేబర్ కోర్టు ఎవార్డును తాత్కాలికంగా నిలుపుదల చేసింది

చీఫ్ రిపోర్టరు చెప్పినట్లు వినలేదని ఈ రిపోర్టరును యజమానులు తొలగించారు ఈ తొలగింపు అక్రమమని లేబర్ కోర్టు తీర్పు యిచ్చింది

ఇక ఆరేండ్లలో రోడ్డురవాణా సంస్థ పొందే అభివృద్ధి

హైద్రాబాద్, ఫిబ్రవరి 4

"1966 ఆఖరుకు ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ రాష్ట్రంలో

రేడియో

ఆదివారం, ఫిబ్రవరి 7

విజయవాడ

(357.1 మీ., 840 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్యసంగీతము 6-40 భక్తిరంజని, 7-0 తె వా 7-15 'అమర వాణి' సంస్కృతకార్యక్రమం (హైదరాబాదు కేంద్రం) 7-30 శ్యామశాస్త్రి స్వరజతులు నిలయ వాద్య సంగీత విద్వాంసులు 8-0 ఆం వా, 8-15 హిం వా 9-30 పాలకొల్లి చిన్నఎల్లల కార్యక్రమం మధ్యాహ్నం 12-30 ఎస్ బాల సుబ్రహ్మణ్య శర్మ 1-30 రేడియో కళాశాల, 1-50 తె వా 2-0 ఎల్లల పాటలు బొమ్మరిల్లు పాటలు 2-20 పంచకల్యాణి ఎల్లల ప్రత్యేక కార్యక్రమం (హైదరాబాదు కేంద్రం) 3-20 ఎస్ కృష్ణస్వామి గోటు వాద్యం సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 డాక్యుమెంటరీ చిత్రాలసమీక్ష ఎస్ సుబ్రహ్మణ్యం 7-40 శ్యామశాస్త్రి నవరత్నమాలిక 8-45 ఎస్ కృష్ణస్వామి గోటు వాద్యం 9-0 ఆం వా, 9-15 'లయ విన్యాసం 11-0 సమాప్తి

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాత్, వాద్యగోష్ఠి, కార్యక్రమ వివరణ 7-0 తె వా 7-15 సంస్కృత కార్యక్రమం బృహత్కథా తద్వాఙ్మయంచ ప్రసంగం, 7-30 శ్యామశాస్త్రి స్వరజతులు (చు కిలే) 8-0 ఆం వా, 8-15 హిం వా మధ్యాహ్నం 12-30 కె యస్ నారాయణస్వామి వీణ 1-0 రంగవల్లి 1-30 రేడియో కళాశాల (వి కిలే) 1-50 తె వా 2-0 హై బి వలె 2-10 ఉ వా 2-20 పంచకల్యాణి, ఎల్లల ప్రత్యేక రంగస్థల కార్యక్రమం (ఆహ్వానితులైన ప్రేక్షకుల సమక్షంలో) 6-20 విజయవాడ వలె సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాం వా, 6-15 'నగర వాణి వాస్తవాలు - నాటిక రచన డి రామలింగం 7-0 తె వా 7-15 కన్నడమున కార్యక్రమం 7-30 యేఫీ ఖూబ్ హై - నాటిక (ఉర్దూ) 8-0 చిత్రసీమ 8-45 మహమ్మద్ ఆజీమద్దీన్ ఖాన్ ఘజల్ 9-0 ఆం వా 9-15 ఉ వా, 9-30 వాద్య సమ్మేళనం (చు కిలే) 11-0 సమాప్తి

హైద్రాబాద్ - బి

42.02 మీ (7140 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాత్ 8-30 మాలతీ పద్మనాభరావు

30.86 మీ (9720 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 12-30 హై ఎ వలె 2-0 వాద్యగోష్ఠి శ్యామశాస్త్రి కృతులు 2-20 హై ఎ వలె

60.14 మీ (4989 కిలోహెర్జ్)

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామస్థులకు 7-0 తె వా 7-15 గ్రామస్థులకు, 7-30 లలిత్ సంగీత్ 7-40 విజయవాడ వలె 9-15 ఆర్ హనుమంతరావు లలిత్ సంగీత్ 9-30 హై ఎ వలె 11-0 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 5

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

తోలిమి పొట్లా	181	0 0
మూస	180	0 0
వరగు	86	4 0
కొండి 100 తులములు	213	0 0
తులము	2	8 0

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తది రు	28	0 0
వంకసన్నాలు	26	0 0
12 నెంబరు	25	8 0
అక్కుళ్ళు	25	0 0
తుమము	25	0 0

బియ్యం ధరలు

24 నెంబరు కొత్తది	66	0 0
వంకసన్నాలు	62	0 0
12 నెంబరు	60	0 0
అక్కుళ్ళు	57	0 0
తుమము	57	0 0

అపరాల ధరలు

మినుములు 240 కాం	49	8 0
కందులు	41	8 0
నల్లపెసలు (మాగాణి)	48	0 0
పచ్చపెసలు	44	0 0
పచ్చపెసలు (మెట్టది)	45	0 0
శెనగలు (శేవాళి)	49	0 0
శెనగలు (పంజాబు)	40	8 0
ధనియాలు 26 కుంచాలు	32/-87	0 0
ఉలవలు	39	0 0
ఆముదాలు	48	0 0
పంచదార (పుయ్యూరు)	118	0 0
కొబ్బరినూనె డబ్బా	40	8 0
వెల్లుల్లి మణుగు	7-0	0 8 0
యెల్లం "	5-8-0	7 0 0
మిర్చి "	18/-	26 0 0
నీరుల్లి		1 15 0
చింతపండు (మ) కొత్తది	8/-	17 0 0
నువ్వులనూనె "		82 0 0
తేయాకు నగపప్పు 177 కాం		
జగ్గయ్యపేట	73	0 0
కోదాడ	74	0 0
మూసి మణుగు	20	0 0
కోకో 160 కాయలు	25	6 0
కొబ్బరికాయలు 1000	190	0 0
పంచులు 100	109	0 0
డిటో ఫార్వర్డ్	101	0 0

పొగాకు నిల్వలను ఖరీదు చేయించాలి

ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ తీర్మానాలు

విజయవాడ, ఫిబ్రవరి 4

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గ తీర్మానాలను ఇటీవల కొన్నింటిని ప్రకటించాము కాగాయిప్పుడు మిగిలిన వాటిని ప్రచురిస్తున్నాము — సం॥

"గుంటూరుజిల్లాలో వర్జీనియా, నాటు పొగాకు నిల్వలున్నవి తిరిగి కొత్త సరుకు మార్కెటులోకి వస్తోంది అయినప్పటికీ మధ్యరకం, లోగ్రేడు వర్జీనియా పొగాకు గత సంవత్సరపు నిల్వలు సుమారు ఒకకోటి పౌనల వరకు యున్నది సత్తెనపల్లి తాలూకాలో నాటు పొగాకు నిల్వలు కూడ వున్నాయి ఈస్టాకు విడుదలకై గత సంవత్సరము గుంటూరు జిల్లాలో ఆందోళనచేసి ప్రభుత్వదృష్టికి తేవడమైనది

మనదేశానికి కొరతగా యున్న విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించగల పొగాకు విడుదలకు ప్రభుత్వము ప్రయత్నించకుండుట విచారకరము పెద్ద ఎత్తున పాతస్టాకులున్నందున ఈ సంవత్సరపుపంట విడుదలకూడ ఒక సమస్యగా ముందుకు రానున్నది అందుచేత ప్రభుత్వము పొగాకు విడుదలకు వెంటనే కిరాయి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

1 వస్తుమార్పిడి పద్ధతిలో జపాను తదితర దేశాలతో వ్యాపార ఒడంబడికలు చేసుకోవాలి 2 చేదున్న నిల్వలను స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ ఖరీదు చేయాలి 3 స్థిరమైన మార్కెట్ల సంపాదనకొరకు కేంద్రప్రభుత్వంకృషి చేయాలి"

గోదావరి డెల్టా లోకలైజేషను పథకం

"గోదావరిడెల్టాలో దాళ్వాభూముల నిర్ణయం జరిగి చాల కాలమయింది అర్హతయిన భూములు ఆ నాడు దాళ్వా జోన్‌లో చేర్చబడకుండా వదలివేయబడినవి వున్నాయి అంతేగాక, అదనపు దాళ్వా పంపకము సక్రమముగ జరుగుటలేదు ఈ కారణములవలన దాళ్వాభూముల నిర్ణయం పునరాలోచన చేయాలని ఉభయజిల్లా రైతుసంఘములు, ఇరిగేషన్ సభ్యులు, రైతాంగము చాలాకాలంగా ఆందోళన చేయటంజరిగింది ప్రభుత్వం ఈ ఆందోళనను గుర్తించి లోకలైజేషన్ స్కీమును తిరిగి తయారుచేయుటకు పూనుకోవడం సంతోషించవలసిందే

ఇందుకు నియమించబడిన ప్రత్యేక సిబ్బంది, రెండు జిల్లాల కన్‌సల్టేటివ్ కమిటీలు, రెవెన్యూబోర్డు సభ్యుడు కలిసి ఆలోచించి లోకలైజేషను తయారుచేయుటకు సాల్టుతరగతులుగ నిర్ణయించాలనుకున్నారు ఈవిధంగా నిర్ణయించుకున్న పద్ధతులు ఇప్పుడు అమలుజరుగకుండా పోతున్నాయనేది స్పష్టంగా కన్పిస్తోంది మొదటి పంటకు ఎట్టి ఆస్కారము లేక పర్మనెంటు జోన్‌లో వున్న కొన్ని భూములును, యిపుడు బైనియల్ జోన్‌లో చేర్చుతున్నారు పెక్కులేషన్ హద్దులను గుర్తించకుండా నిర్ణయాలు చేస్తున్నారు అట్లే కాల్వ చివరభూములు అంత భూమికి నీరు సరఫరాకాదు అనే సాకుతో చివరిభూములను లొకేషన్ జోన్ నుండి మినహాయిస్తున్నారు ఇలాంటి అక్రమాలు జరుగకుండా ఇంతకుముందు నిర్ణయించుకున్న సూత్రములను ఖచ్చితంగా అమలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతోంది

మొదటి పంటకు అవకాశంలేని భూములను పర్మనెంటు జోన్‌లో వుంచాలి కాల్వ చివరి భూములను చివరినుండి లొకేషనులోనికి చేర్చాలి పెక్కులేషను హద్దులను తప్పక దృష్టిలో వుంచుకొని నిర్ణయాలు చేయాలి

ఈ స్కీముపై తుదినిర్ణయం చేయునపుడు ఉభయజిల్లాల రైతుసంఘములకు ప్రాతినిధ్యం యివ్వాలని ఈ కార్యవర్గము కోరుతోంది"

బల్వితా ఈనాములను రద్దు చేయాలి

"తెలంగాణాప్రాంతములో బల్వితా ఈనాములు నేటికీ రద్దు చేయబడలేదు గతించిన కాలానికిచెందిన ఈ పాత పద్ధతి నేడు నిరుపయోగమే గాక బల్వితా ఈనాందార్లపట్ల ప్రాణసంకటంగా పరిణమించింది గ్రామ పెత్తందారులు, గ్రామోద్యోగులు, అధికారులు నేటికీ వీరితో వెట్టిచాకిరీ చేయించుకొనుచున్నారు

ఏ తాతలనాడో ఈ నాము గా యిచ్చిన ఈ భూములు, ఆయా కుటుంబాలు నేడు చాల పెద్దవగుటవల్ల ఒక్కొక్కరికి సెంటు కూడ రాక సేవ్యానికి చాల అసౌకర్యంగా వుంది దీనితో ఉపాధి జరగకపోగా, కేవలపని చూచుకోనకుండా వెట్టిచాకిరి చేయవలసి వస్తున్నది గ్రామోద్యోగుల యిష్టప్రకారం మెలగవలసి వస్తే ఈ నాంభూమిని గుంజి ఇంకొకరికి ఇస్తామని బెదిరించి వెట్టిచాకిరి చేయించుకొనుట సర్వేసర్వత్రా ఆచరణలోవుంది

వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ప్రభుత్వము ఎన్నిసార్లు ఎన్ని సర్క్యులర్లు, ఆర్డర్లు వేసినా ఈ ఈనాము లున్నంత వరకు వెట్టి రద్దుకాదు వీటిని సాకుగా తీసుకొని ఏదోరూపమున ఉద్యోగులు వెట్టిచాకిరి చేయించుకోగలరు

అందువల్ల ఈ నాందారుల భూములను కౌల్దారు భూమిలాగ పట్టా వారి పేర చేయాలని, తద్వారా జమీందారీయుగ చిహ్నాలను తుడిచివేయాలని ప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వాన్ని కోరుతూంది"

బావుసబ్సిడీ

"మెట్ట ప్రాంతాలలో ముఖ్యంగా రాయలసీమలో ఎక్కువ బావులు త్రవ్వినీటి సదుపాయాలు కల్గించినట్లయిన గ్యారంటీగా పంటలు పండించే అవకాశం ఏర్పడుతుంది

అనేక ప్రాంతములకు గురైన రైతులు స్వయంగా పూర్తి ఖర్చులు భరించి బావులు త్రవ్వుకోలేరు ప్రభుత్వము ఇంతవరకు బావుల సబ్సిడీలు ఎక్కువ సంఖ్యలో యిచ్చుటలేదు

ఇరిగేషన్ ప్రాజెక్టులవల్ల లాభం పొందని ప్రాంతాలలో విరివిగా బావులకు సబ్సిడీలు యిచ్చి, అధికోత్పత్తికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని ప్రదేశ్ కార్యవర్గం కోరుతుంది"

కేరళ ఎన్నికల నిధి

విజయవాడ, ఫిబ్రవరి 4

"విశాలాంధ్ర" ఆఫీసుకు విడిగానూ, మనియార్డర్లు ద్వారానూ కేరళ మొత్తం శ్రీ రాపర్తి చక్రవర్తి, కె ఈశ్వరమ్మ - విజయవాడ రు 18, టి వి రామారావు - పాడేరావు విశాఖజిల్లా రు 50, పులగుజ్జు నాంచారయ్య - వెనంపూడి కృష్ణా రు 16, వెలగల వెంకట సుబ్బిరెడ్డి - కొమ్మూర పగో రు 10, కోట కృష్ణారెడ్డి - బురకచర్ల - నల్లగొండ రు 15, నెల్లూరి సూకరాజు - ధర్మవరం, తూగో రు 20 జమ్మల శేషగిరిరావు తుళ్లూరు - గుంటూరు 10, పున్నా వెంకయ్య బొంబాయి 20, యలమంచిలి మల్లిఖార్జునరావుగారి ద్వారా మేదూరు - కృష్ణా 21-12, పి నరసింహారావు చందుపట్ల - నల్లగొండ 12-15, గంగపట్నం వెంకయ్య నూనెగుంటపాడు - నెల్లూరు 10, నున్న సోమయ్య, సిద్ధాపురం - పగో 10

తక్కినవి యితరములు

నెల్లూరుజిల్లా వాటంచేడు గ్రామక శాఖ రు 22-75, అప్పరపాడు గ్రామక శాఖ 7-50, గూడూరు 11 వ వార్డునుండి యిద్దరు 6 లు

ధరశేశ్వరం పర్కుసెంటర్ (సాల్టర సారి) వసూలు అయిన రు 20 లు

మైసూరుస్టేటు పావగడ నుండి మూడవసారిగా రు 26 లు

పార్వతీపురం చెరుకు ఫ్యాక్టరీకి అగ్నిప్రమాదం

పార్వతీపురం, ఫిబ్రవరి 2

యిక్కడ జనవరి 30 వ తేదీ మధ్యాహ్నం ఎలెక్ట్రిక్ చెరుకుగానుగ ఫ్యాక్టరీ అగ్ని ప్రమాదానికి గురి అయింది సుమారు 4000 లు విలువగల బెల్లం, యితరపనిముట్లు, రు 1000 కరెన్సీ కాలిపోయాయి

ధారవరం హనుమంతపేట దగ్ధం

నిడదవోలుకు 2 మైళ్ళ దూరంలో నున్న ధారవరం హరిజనపేటలో అగ్ని ప్రమాదంవల్ల సుమారు 80 గృహములు కాలిపోయినవి నిరుపేదలైనహరిజనులు నిల్వనీడలేక, తినతిండిలేక విచారించుచున్న సందర్భమున పంచాయతీ సభ్యులు గ్రామపెద్దలు తాత్కాలికముగా రక్షణకల్పించి, వారికందరికీ భోజన సదుపాయములు చేయించారు

శ్రీ వేణుగోపాలరెడ్డికి సత్యవేడులో సన్మానం

సత్యవేడు, ఫిబ్రవరి 1

అమెరికా, జపాను దేశాలలోని వ్యవసాయ పద్ధతులను పరిశీలించుటకు భారత ప్రభుత్వముచే పంపబడిన కృషీవలుల బృందములో ఒకరుగా 4½ నెలలపాటు ఆ దేశాలలో పర్యటించి వచ్చిన శ్రీ ఈశ్వరపాక వేణుగోపాలరెడ్డిగారికి యిక్కడ సన్మానంచేశారు

సభకు సత్యవేడు, ఆ పరిసర ప్రాంతాలనుండి సుమారు పదిహేనువేల జనం సభకు హాజరయ్యారు పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అధ్యక్షతవహించారు

1 జనవరి 25, 26 తేదీల్లో రాజమండ్రిలో ఆంధ్ర స్టేట్ వి యల్ టి డి మహాసభలో శ్రీ కె యల్ నరసింహంగారు అధ్యక్షోపన్యాసం యిస్తున్న దృశ్యం 2 శ్రీ జి ఎస్ బాలాజీదాసు గారు కార్యదర్శి నివేదిక నిస్తున్నప్పటి దృశ్యం

జమాబందికి రాబోమని గ్రామోద్యోగుల తీర్మానం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2

సత్తెనపల్లి కాలూకాలో ఈ నెల 10 వ తేదీ నుంచి జరిగే జమాబందికి గ్రామోద్యోగులు హాజరగుటకు వీలు లేదని తహశీల్దారుకు తెలియజేస్తూ తాలూకా గ్రామోద్యోగుల సంఘ వార్షిక మహాసభలో తీర్మానించారు

జమాబందికి కావలసిన ఫారాలు ఈ నెల 1 వ తేదీ వరకు ఇవ్వలేదనీ, ఇందువల్ల గ్రామోద్యోగులు లెక్కల పని పూర్తి చేయజాలరనీ తెలిపారు

మహాసభ సత్తెనపల్లి శ్రీ శరభయ్యగారి హైస్కూలు భవనంలో పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ కాసు కోటయ్యగారి అధ్యక్షతనజరిగింది 340 మంది గ్రామోద్యోగులు హాజరైనారు శ్రీ కొర్రపాటి మల్లికార్జునరావు పంతులుగారు సభను ప్రారంభించారు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మువగపాటి తిరుపతిరావుగారు వార్షిక నివేదికను సమర్పించారు

ఫిబ్రవరి 1 నుండి 4 మాసాలు నెలవు మంజూరుచేయవలసిందిగా గ్రామోద్యోగులు దాఖలుచేసిన నెలవు దరఖాస్తులను తహశీల్దారు నిరాకరిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై రాష్ట్ర సంఘ కార్యవర్గం తీసుకొనే ప్రత్యక్ష చర్యలన్నిటిని క్రమశిక్షణతో నిర్వహించడానికి సంసిద్ధతను తెలియచ్చుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు

నూతన అధ్యక్షులుగా శ్రీ యం చిం ఎర య్య గారిని, ప్రధానకార్యదర్శిగా శ్రీ మువగపాటి తిరుపతిరావు గారిని ఎన్నుకొన్నారు

ఏడు నెలలుగా జీతాలు ఇవ్వని కాలేజీ

విజయవాడ, ఫిబ్రవరి 2

గత జూలై 7 వ పురపాలక సంఘం వారు హైద్రాబాదు హిందీ ప్రచార సభవారి నుంచి స్వాధీనం చేసుకొన్న స్థానిక ప్రాచ్య భాషా కళాశాలలోని ఉపాధ్యాయులకు నేటివరకూ జీతాలు చెల్లించబడలేదని తెలుస్తున్నది

గత నెలలో విద్యాశాఖాధికారి, ప్రభుత్వ కార్యదర్శికూడా ఉపాధ్యాయుల జీతాలు చెల్లించి రిపోర్టును పంపవలసిందిగా పురపాలక సంఘ ప్రత్యేకాధికారిని ఆదేశిస్తూ ఉత్తర్వులు పంపినా ఇంకవరకు అవి అమలుజరుపబడక పోయినందున అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అగచాట్లు పడుతున్నారు ఈ కళాశాలలో భాషా ప్రవీణ కోర్సుకు తర్ఫీదు ఇస్తున్నారు ఇది ఆంధ్రవిశ్వకళా పరిషత్తుకు అనుబంధించబడిన సంస్థ

ఈ కళాశాలను పురపాలక సంఘం అధీనంలోకి తీసుకున్నప్పుడు అంతా సంతోషించారు కాని ఈదుస్థితి విని అంతా విచారిస్తున్నారు ఈ విషయం విద్యాశాఖ, స్థానిక స్వపరిపాలనాశాఖా మంత్రుల దృష్టికి తేబడి ఏడు నెలలు దాటినా ఫలితం కలుగలేదు

పాలకొల్లులో చేనేత సప్తాహం

పాలకొల్లు, ఫిబ్రవరి 2

నేడు ఏడవ అఖిలభారత చేనేత సప్తాహం సందర్భంలో పాలకొల్లులో బ్రహ్మాండమైన ఊరేగింపు జరుపబడింది యీ సప్తాహ మహోత్సవంలో పాలకొల్లు, చింతపర్రు, రావిపాడు, పెనుమర్రు, లంకలకోడేరు, దగ్గులూరు (నీల, శివదేవ) దిగమర్రు, వేవవరం, ఆచంట, బర్గేశ్వరం వీరవ్వసాపేటీలు, మరియు పాలకొల్లు సేల్స్ ఎంపోరియంవారు వివిధ రకములైన చేనేత వస్త్రములను బండ్లపై అలంకరించి బ్యాండు మేళములతో ఊరేగింపు జరిపారు

సాయంత్రం చేనేత సహకారసంఘ ఆఫీసులో శ్రీ బళ్ళ వీరభద్రరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభలో పలువురు చేనేత పరిశ్రమ అభివృద్ధి గురించి, యీ చేనేత వారోత్సవాల ప్రత్యేకతనుగురించి వివరించారు

తణుకు, ఫిబ్రవరి 3

తణుకు పంచాయతీబోర్డు ఉపాధ్యక్షుడుగా శ్రీ తోట సుబ్బారావుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

యువజనోత్సవ సన్నాహాలు

గుంటూరు, ఫిబ్రవరి 5

గుంటూరులో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జరిగే ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి-యువజనోత్సవాలకు సన్నాహాలు మరుమోగా సాగుతున్నవి గుంటూరు రింగ్ రోడ్డులో చంద్రమౌళి నగర్‌లో ప్రత్యేక పెండాల్ నిర్మాణానికి చర్యలు గైకొనబడుతున్నవి పట్టణమంతటా ఉత్సవాలను గూర్చి ప్రచారం విరివిగా జరుగుతున్నది

ఉత్సవాలను జయప్రద మొనరించేందుకు జిల్లా అంతటా యువజన కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారు విశాలాంధ్ర సేకరించుటంమాత్రమేగాక గ్రామాలలో వస్తు రూపేణా కూడా కృషి జరుపుతున్నారు

చాల గ్రామాలనుండి కూరగాయలు మొదలైనవి పంపుతామని వాగ్దానాలు, వసూళ్ళుకూడా జరుగుతున్నాయి

ప్రతినిధులు

ఉత్సవాలకు హైదరాబాదునగరం నుండి పదిమంది ప్రతినిధులను పంపటానికి నిర్ణయించబడినట్లు హైద్రాబాదు నగర ప్రజాస్వామిక యువజన సంఘ కార్యదర్శి తెలియజేశారు

శ్రీకాకుళం జిల్లానుండి ఉత్సవాలకు 20 మంది ప్రతినిధులను పంపుతున్నట్లు, జిల్లా యువజనసంఘ ఆర్గనైజింగుకమిటీ కన్వీనరు తెలిపారు

నెల్లూరు పట్టణం స్టోన్ హౌస్‌పేట నుండి ముగ్గురు ప్రతినిధులు వస్తున్నట్లు వ్రాశారు. నెల్లూరుజిల్లానుండి ప్రతినిధులు విరివిగా సన్నద్ధమవుతున్నట్లు కూడా తెలుస్తున్నది రామచంద్రపురం పట్టణంనుండి ముగ్గురు ప్రతినిధులు బయలుదేరుతున్నట్లు వ్రాశారు తూర్పు గోదావరిజిల్లా అంతటినుండి ప్రతినిధులను పంపేందుకు సన్నాహాలు చేస్తున్నారు,

విశాఖపట్టణం జిల్లానుండి 15 మంది ప్రతినిధులను పంపేందుకు విశాఖజిల్లా యువజనసంఘ కార్యవర్గం నిర్ణయించింది విజయజిల్లా యువజనోత్సవాల సందర్భంలో జరిపిన చిత్రలేఖనం అల్లిక - కుట్టుపని ప్రదర్శనలో ప్రదర్శించబడిన చిత్రలేఖనం, అల్లిక - కుట్టుపనిలో ఉత్తమంగా భావించబడిన వాటిని ప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలలో జరుగు ప్రదర్శనకు పంపించనున్నట్లు తెలిపారు

ప్రతినిధి రుసుం తగ్గింపు

ప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాల ప్రతినిధి రుసుం తగ్గించబడింది ఒక్కొక్కరు ఎనిమిది రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది ఉత్సవాలు జరిగే అయిదు రోజులూ రోజుకు రెండు భోజనాలు రెండుసార్లు కాఫీ ఫలహారాలు, నివాస సౌకర్యం కల్పించబడుతుంది ప్రదర్శనలన్నింటినీ చూడవచ్చు

ఎడవల్లి వ్యవసాయ సహకార పరపతిసంఘం

ఖమ్మం, ఫిబ్రవరి 1

ఖమ్మంతాలూకా ఎడవల్లి గ్రామ వ్యవసాయసహకార పరపతిసంఘం అసాధారణ మహాసభ జనవరి 31 వ తేదీన జరిగింది 78 మంది సభ్యులు పాల్గొన్నారు పోలీసుబ్లాకు సహకారశాఖ సూపర్‌వైజరు ఎన్నికలు నిర్వహించారు ఈ క్రిందివారు ఎన్నికైనారు

అధ్యక్షులు శ్రీ బాక్సిం పట్టాభిరామయ్య, కార్యదర్శి శ్రీ కంకిపాటి గోపాలరావు, శ్రీయుతులు వరగాని వెంకట నారాయణ, కనకబండి రంగయ్య, గాదె రామయ్యగారలు డైరెక్టర్లు

జామి

విశాఖజిల్లా జామిలో గాంధీజి వర్ధంతి సమయమున యువజన సంఘ యాజమాన్యమున శ్రద్ధాంజలి సభ చేసారు సుమారు వేయిమందికి అన్నసంతర్పణ జరిగింది విశాలాంధ్రులకు వస్త్రదానము చేశారు

నల్లగొండజిల్లా పరిషత్ ప్రథమ సమావేశాలు

ప్రతిపక్షస్థానంలో కమ్యూనిస్టు సభ్యుల సవిమర్శక, నిర్మాణాత్మక కృషి

నల్లగొండ, ఫిబ్రవరి 1

నల్లగొండజిల్లా పరిషత్తు ప్రథమ సమావేశం జనవరి 28, 29 తేదీలలో జరిగినవి 28వ తేదీ ఉదయం స్థాయీ సంఘాలలోకి సభ్యులను ఎన్నుకునే కార్యక్రమం పూర్తి చేయబడింది తర్వాత హుజూర్‌నగర్ బ్లాకునుండి స్వతంత్రుడుగా ఎన్నుకోబడ్డ శ్రీయం అప్పారావుగారు ప్రమాణస్వీకారం చేశారు

తర్వాత వివిధస్థాయీసంఘాలు తమ తమ ఎజెండా ననుసరించి సమావేశాలుజరిపి తీర్మానాలామోదించినవి స్థాయీసంఘాల పనులు పూర్తి అయినతర్వాత పరిషత్తు సమావేశమై 1959-60 సంవత్సరపు 4 నెలల బడ్జెట్టును ఆమోదించారు

పరిషత్తు సమావేశాలకు అధ్యక్షుడు శ్రీ జి యస్ రెడ్డిగారు, స్థాయీ సంఘాలు జిల్లాకలక్టరు శ్రీ శ్రావణ కుమార్ గారు అధ్యక్షత వహించారు

పాత జిల్లాబోర్డు తీర్మానాల పునరాలోచన

స్థాయీ సంఘాలలోనూ, పరిషత్తు సమావేశంలోనూ కమ్యూనిస్టుపార్టీ పాత్ర చాలా ముఖ్యమైనదిగానూ, సకారాత్మకంగానూ వున్నందుకు కాంగ్రెస్‌వారు సైతం అభినందించారు

పాతజిల్లాబోర్డు నిల్వలు, ఆస్తులు, స్కీములు పరిషత్తు స్వాధీనం చేయబడ్డవి. అందువల్ల పాతజిల్లాబోర్డు ఆమోదించిన తీర్మానాలు ఈ పరిషత్తు సమావేశంలో పునరాలోచించే అవకాశం చిక్కింది నామినేట్ చేయబడ్డపాతజిల్లాబోర్డుఆఖరుసమావేశంలో అనేక స్కీములు మంజూరు చేసింది పులకుబడిగలవారు ఆవిధంగా ఆమోదింపజేసుకున్నారు అందులో చాలా స్కీములు ఇంతవరకు ప్రారంభంకూడా కాలేదు! కొన్ని అంచనాలు కూడా తయారు చేయబడలేదు అంతేగాక కొన్ని స్కీములు సేయగా బ్లాకు సమితులు నిర్వహించవలసినవి కూడా వున్నవి అలాగే స్వతంత్రసంస్థలుగావున్న వాటికి దానం చేసే పద్దులు కూడా లేకపోలేదు ఇలాంటి స్కీములన్నీ చేర్చి పరిషత్తు బడ్జెటు అంచనాలలో ఇవ్వబడ్డవి వీటన్నిటినీ ప్రతిపక్షం నిశితంగా పరిశీలించింది మార్చివాటికి పూర్తిచేయగల స్కీములను మాత్రమే ఆమోదించేటట్లూ, జిల్లాపరిషత్తుకుసంబంధంలేని స్కీములను తొలగించేట్లు చేయగలిగింది

అలాగే బ్లాకు సమితుల బడ్జెట్లు తిరుగదోడి తమ ఇష్టంవచ్చినట్లు మార్పించడానికి కాంగ్రెసువారు చేసిన ప్రయత్నాలను జాగ్రత్తగా అడ్డుకొని సాగరురాడా కమ్యూనిస్టు ప్రతినిధులు కృషిచేశారు

అధికార దుర్వినియోగం

బట్టబయలు చేయుట

ప్రశ్నల సంఖ్యాన్ని ఉపయోగించుకొని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు అనేక వక్రమార్గాలను బహిరంగ పరచారు అన్నిటికంటే ముఖ్యంగా ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనకు నాన్ బ్లాకు ప్రాంతాలనుండి పంపుతున్న 20 మంది వ్యవసాయదారులను గురించి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి పిచ్చిరెడ్డిగారు తెచ్చినతీర్మానమీద ప్రతిపక్ష సభ్యులు అనేక అక్రమాలను బయటపెట్టారు ఉదాహరణకు నాగారం బ్లాకు నుండి వెళ్ళవలసిన వారిలో ఇరువురు ఆత్మకూరుబ్లాకుశాపురుల్లు వెలుగుపల్లిఅనేబడే గ్రామస్తులున్నారు ఇందులో ఒకరు జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుల వారిబావమరిది మరొకరువారి సేరిదారు నూకెట్టుపల్లి బ్లాకునుండి వెళ్లవలసిన వారిలో నల్లగొండ సిటీ మునిసిపాలిటీ వ్యక్తి ప్రముఖ వ్యాపారస్తుడున్నాడు కోదాడు బ్లాకులిస్టులో హుజూర్‌నగర్ బ్లాకుకు చెందిన వ్యాపారస్తుడు కోట నారాయణను చేర్చారు ఈవిధంగా 20 మందిలిస్టులో కమ్యూనిస్టుపార్టీకి చెందిన వ్యక్తి శ్రీ రాఘవరెడ్డిగారి పేరున్నది మిగిలినవారంతా ధనవంతులు, వ్యాపారస్తులు అయినా కాంగ్రెసు ప్రముఖులే! ఒక దశలో దీనిమీద చర్చ చాలా తీవ్రరూపం దాల్చింది అతి నగ్నంగా అధికార దుర్వినియోగం బయటపెట్టబడింది "ప్రభుత్వ సొమ్మును అధికారపార్టీవారు ఢిల్లీ దర్శనానికి ఉపయోగించుతున్నందుకు నిరసనగా మా పార్టీవాడైన రాఘవరెడ్డిగారి పేరును ఉపసంహరించుకుంటున్నాము" అని శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు ప్రకటించారు రాఘవరెడ్డిగారు తన కార్డు పరిషత్తువారికి ఒప్పగించారు ఎందుకంటే ఈ లిస్టు ప్రభుత్వంవారికి పంపబడి నిర్ణయమై పోయింది గనుక సవరించే అవకాశంలేదని సమాధానం చెప్పబడింది అందుకే రాఘవరెడ్డిగారి పేరు ఉపసంహరణ జరిగింది ఈ సందర్భంలోనే పరిషత్తు అధ్యక్షుడు "చాలా పెద్ద పొరపాటే జరిగింది గనుక ఈ పొరపాటును ప్రతిపక్షం క్షమించాలని" కోరవలసి వచ్చింది

"హరిజనుల ఇండ్లస్థలాలకు సంబంధించిన పెండింగుకేసులన్నీ 1960 మార్చి నాటికివిచారణపూర్తిజేసి స్థలాలుఇప్పించాలి" అని రెవన్యూ అధ్యక్షులను కోరుతూ శ్రీ దొడ్డా నరసయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది

ముగింపులో శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావుగారు ఆఫీసు స్టాఫుకు కొత్త అయినా రాత్రి, పగలు కష్టపడి వారి వైపునుండి ఏ పొరపాటు లేకుండా నిర్వహించినందుకు అభినందించారు ముందుముందు తగినంత సమయమిచ్చి చర్చలు ఇంకా సమగ్రంగా జరుగుటకు పూనుకోవాలని అధ్యక్షులను కోరారు

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానం

విశాఖ, కర్నూలులలో నిరసన సభలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ నెల్లూరు సమావేశం యిచ్చిన ఎలుప

'కాంగ్రెసు కూటమి ఉబ్బి తబ్బిబ్బు కానవసరం లేదు'

కేరళ ఎన్నికల ఫలితాలపై "న్యూయార్క్ టైమ్స్" వ్యాఖ్య

న్యూయార్క్, ఫిబ్రవరి 4

"1957 ఎన్నికల ఫలితాలతో పోల్చితే, కాంగ్రెస్ కూటమి అభివృద్ధి సాధించినమాట వాస్తవమేగాని, ఉబ్బి తబ్బిబ్బు అవాల్సిన కారణం కనబడ్డంలేదు. ఈదఫా కమ్యూనిస్టులకు గణనీయమైన ఓట్లే వచ్చాయి" అని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక కేరళ ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ సంపాదకీయం వ్రాసింది.

ఆ పత్రిక యింకా యిలా వ్యాఖ్యానించింది

"1957 ఎన్నికలతో పోల్చితే ఒక భేదం కనపడుతోంది ఈదఫా కమ్యూనిస్టేతర పార్టీలు ఏకమవడమే గాకుండా, తమ అనుయాయులు సమీతం భయపడి ఓట్లువేశారు

"స్వాతంత్ర్య సముపార్జనానంతరం గడచిన దశాబ్దంలోనూ కేరళలో ఏకీకలుగావున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు బలహీనంగానూ, లంచగొండి తనానికి, అసమర్థతకు పేరుమోశాయి ఫలితంగా 1958 లో కమ్యూనిస్టుల ఏర్పడ్డం కేరళలో కమ్యూనిస్టుల ఓటమికి మరో కారణం

"ఇకయిప్పుడు విజయంపొందిన కమ్యూనిస్టేతర పార్టీలు చేయవలసిందేమిటంటే, తమమధ్య స్పర్థలను, కీచులాటలను మానుకోవాలి వీటివల్లనే కమ్యూనిస్టులు లోగడ అధికారంలోకి వచ్చారని గమనించాలి"

తాలు కూడుకున్నాయి మరో అవకాశం కల్పించింది ఈ దఫాఅయినా మంచి జరుగుతుందని ఆశించవచ్చునేమో" అని వ్రాసింది

ట్రిబ్యూన్ వ్యాఖ్య

న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ అనే పత్రిక యిలా వ్రాసింది

"భారతరాజకీయ జీవితంలో ఇటీవల అత్యధిక ప్రభావం కల్గించుతూ కచ్చిన కమ్యూనిస్టు వైరా విమయంలో భ్రమలు తొలగి, అసుమాశాలు ఏర్పడ్డం కేరళలో కమ్యూనిస్టుల ఓటమికి మరో కారణం

"ఇకయిప్పుడు విజయంపొందిన కమ్యూనిస్టేతర పార్టీలు చేయవలసిందేమిటంటే, తమమధ్య స్పర్థలను, కీచులాటలను మానుకోవాలి వీటివల్లనే కమ్యూనిస్టులు లోగడ అధికారంలోకి వచ్చారని గమనించాలి"

3,100 మైళ్ళు పయనించిన విమానం

మాస్కో, ఫిబ్రవరి 8

సోవియట్ యూనియన్‌కు చెందిన ఐఎల్-18 టర్బోప్రాప్ విమానం నేడు ప్రపంచరికార్డు నెలకొల్పింది ఈ విమానం గంటకు 480 మైళ్ళ వేగంతో 3,100 మైళ్ళు ప్రయాణం చేసింది. ఇది 10 టన్నుల బరువు మోసుకు పోగల్గింది

ఈ విమానాన్ని ప్రఖ్యాత సోవియట్ ప్రయోగ పైలటు వ్లాడిమార్ కోక్కినాకి నడిపారని 'టాస్' ప్రకటించింది.

1959 లో ముడి యినుము ఎగుమతి

12 లక్షల టన్నులు మించిందని ప్రభుత్వ వ్యాపార సంస్థ ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 4

మద్రాసు, బందరు, కాకినాడ, మంగళూరు, కడలూరు, కార్వార్, చెలికేరి, కొచ్చిన్ల నుండి 1959 లో 12,45,868 టన్నుల ముడి యినుము ఎగుమతి అయినట్లు ప్రభుత్వ వ్యాపార సంస్థ ఒకపత్రికా ప్రకటనలో తెలియజేసింది అంటే గత సంవత్సరం కంటె నూటికి 65 వంతులు ఎక్కువ ఎగుమతి అయిందన్నమాట

దక్షిణాది రేవులనుండి ఎగుమతి అయిన దానిలో 8,25,392 టన్నులు జపానుకే ఎగుమతి అయింది ఇతర దేశాలకు పంపిన ముడి యినుము వివరాలు యివి

జర్మన్ ప్రజాస్వామ్యరిపబ్లిక్ 1,45,779 టన్నులు, యుగోస్లావియా 1,06,989 టన్నులు, హంగరీ 42,456 టన్నులు, ఇటలీ 48,868 టన్నులు, పోలెండ్ 82,868 టన్నులు, తూర్పు జర్మనీ 84 676 టన్నులు, రుమేనియా 8,836 టన్నులు

బొంబాయిలో 2 లక్షల 85 వేల కిమ్మతుగల వజ్రాన్ని విదేశాలకు చేరవేయడానికి తోడ్పడిన ఒక వ్యాపారిని పోలీసులు అరెస్టుచేశారు

అల్జీరియాలో పెద్ద మార్పులు

జరుగగలవని వార్తలు

అల్జీర్స్ ఫిబ్రవరి 8

అల్జీరియాలో ప్రభుత్వ యంత్రాంగంలోనూ, సైనిక శాఖలోనూ త్వరత్వరగా పునర్జీవనంతేవాలని ఫ్రెంచి ప్రధాని డిగ్రే నిన్న నొక ప్రకటనలో పేర్కొన్నారు ఈప్రకటననుబట్టిచూస్తే అల్జీరియాలోని ప్రభుత్వ యంత్రాంగంలోనూ సైనికశాఖలోనూ చాలమందిని మూకుమ్మడిగా తొలగించడం ఖాయమని అనుకుంటున్నారు

ప్రభుత్వానికీ, డిగోల్‌కీ, ఫ్రెంచి శాసనసభ నిన్న అప్పగించిన ప్రత్యేక అధికారాలు ఇందుకు ఉపకరించగలవు ఇంతవరకు అల్జీరియాలోని ఫ్రెంచి సర్వసేనానిగా ఉన్న మారిస్ చాలేని ఇప్పుడా పదవిలో నుంచి తొలగించి మరొక పనిలో పెట్టవచ్చునని కూడా అనుకొంటున్నారు

అల్జీరియాలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి స్థానంలోనూ, పౌరపరిపాలనా సంస్థలలోనూ కూడా మార్పులు తప్పవనుకుంటున్నారు

'దేశంలో గుడ్డ కొరతలేదు'

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

దేశంలో గుడ్డకొరత ఏర్పడుతుందనే భయం అవసరంలేదని ప్రభుత్వ వర్గాలు నేడిక్కడ చెప్పాయి

మిల్లులలోని బట్టనిల్వలు తరిగిపోయాయని, ప్రత్తి సప్లయి లేకపోవడంవల్ల గుడ్డకొరత ఏర్పడే ప్రమాదముందని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను ఈ అధికారులు ఖండించారు

వారింకా ఇలా అన్నారు:

దేశంలో నేడు 400 పైచిలుకు జౌళి మిల్లు లున్నాయి ఇవి తమ సరుకు విడుదలకయి ఒకదానికొకటి పోటీలు పడుతున్నాయి. అయితే ఇవి గుడ్డ కొరత వున్నదనే భావాన్ని పుట్టిస్తాయని మేం అనుకోలేదు పైగా గత సంవత్సరంలో మిల్లుగుడ్డ వుత్పత్తి 492 కోట్ల 50 లక్షల గజాలుండని అంచనా వేయబడింది అలాగే చేనేత, మరమగ్గాలద్వారా ఉత్పత్తి అయిన గుడ్డ 222 కోట్ల 80 లక్షల గజాలుంటుందని అంచనా ఇటీవల ఎగుమతులు పెరిగినప్పటికీ, దేశంలో కావాలసినంత గుడ్డ వుంది"

కేరళ ఎన్నికలు

శ్రీ బూర్గుల కృతజ్ఞత

తిరువనంతపురం, ఫిబ్రవరి 4

ఎంతకాలంనుండో వేచివుండి, మంచి ఉద్రిక్త వాతావరణంలో సాగిన కేరళ మధ్యంతరపు ఎన్నికలు శాంతియుతంగా, హుందాగా పూర్తయినందుకు కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల నేడొక ప్రకటనలో సంతోషం వెలిబుచ్చారు ఎన్నికలు శాంతియుతంగా జరగడంలో సహకరించిన అన్ని పార్టీలకు, ముఖ్యంగా ప్రజలకు ఆయన కృతజ్ఞత తెలిపారు

అమెరికాచే రాకెట్ ప్రయోగం

కేప్ కాన్వడాల్, ఫిబ్రవరి 8

అమెరికా సైనిక రాకెట్లలో అతిశక్తివంతమైన ఖండాంతర బాలిస్టిక్ మిసైల్‌నొకదాన్ని నేడు విజయవంతంగా ప్రయోగించ గలిగారు

వేతనాల కమిషన్ సిఫార్సులు, అందుపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం రామ్ శ్రీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని బీహారు ఆర్థికశాఖ ఉపమంత్రి అన్నారు

వారోషిలోవ్‌కు నేపాల్ రాజు విందు

ఖాట్మండూ, ఫిబ్రవరి 4

"సోవియట్ - నేపాల్‌లమధ్య భాషా, సంస్కృతి, ఆచార వ్యవహారాలు భిన్నమైనా, ఉభయదేశాలకు సంబంధించిన శాంతి, భద్రతలే ప్రధాన విషయం"మని సోవియట్ అధ్యక్షుడు వొరోషిలోవ్ నేడిక్కడ తన గౌరవార్థం నేపాల్ రాజు మహేంద్ర యిచ్చిన విందులో మాట్లాడుతూ అన్నారు

ఈ సందర్భంలో వొరోషిలోవ్ సోవియటు ప్రధాని క్రుశ్చేవ్ విశ్వజనీన నిరాయుధీకరణను సాధించేందుకు చేసిన ప్రతిపాదనలను ప్రస్తావించి యిలాఅన్నారు "ఇతరదేశాలుకూడా ఈ ప్రతిపాదనలను ఆమోదించినట్లయితే, సోవియట్ యూనియన్ అందుకు సర్వవిధాలా సంసిద్ధంగా వుంది

"ఇంతవరకూ కలసాధిపతులు నేపాల్-సోవియట్ యూనియన్‌ల మధ్య ఒక అడ్డంకిని కల్పించారు అది ఇప్పుడు ధ్వంసమైంది గత తొమ్మిది సంవత్సరాలుగా నేపాల్‌లో వచ్చిన గొప్ప మార్పులవల్ల మన ఉభయ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలు యితోధికంగా అభివృద్ధి చెందుతున్నాయి" అని అన్నారు

అంతకుముందు రాజు మహేంద్ర ప్రపంచ శాంతి సాధనలో సోవియట్ యూనియన్ కృషిని గూర్చి వివరించారు "నేపాల్ ఎల్లప్పుడూ శాంతినే వాంఛిస్తోంది స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను గౌరవిస్తోంది శాంతియుత సహజీవనంలో సంపూర్ణమైన నమ్మకం మాకు వుంది" అని ఆయన అన్నారు

విజ్ఞానశాస్త్రంలో సోవియట్ బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించిందని, సోవియటు విజయాలు ఇతర దేశాలకు ఉత్సాహ ప్రోత్సాహాలనిస్తాయని నేపాల్ రాజు అన్నారు.

నేపాల్‌కు సోవియట్ యూనియన్ చేస్తున్న నిస్వార్థమైన సాంకేతిక, ఆర్థిక సహాయానికి ఆయన కృతజ్ఞత తెలిపారు

వ్యవసాయోత్పత్తికి యంత్రాలవసరం

సోవియట్ ట్రాక్టర్ల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఆంధ్ర ఆహారమంత్రి ప్రసంగం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

"వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పద్ధతులను ప్రవేశపెట్టినందువల్ల ఉత్పత్తి కుంటుపడదు సరికదా, సామాన్య గ్రామీణ ప్రజలు నిరుద్యోగులయ్యే ప్రమాదంలేదు" అని ఆంధ్ర ప్రదేశ్ ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి నేడిక్కడ నవభారత వ్యవసాయ వ్యాపార శాఖ్పోరేషన్(విజయవాడ) వారు ఏర్పాటుచేసిన ట్రాక్టర్ల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ చెప్పారు

ఈ ఉత్సవానికి అనేకమంది వ్యవసాయశాఖ అధికారులు, వ్యాపారులు, సోవియట్ వర్తకసంస్థ ప్రతినిధి కుచిన్‌లోవ్ తదితరులు హాజరైనారు

భారతదేశంలో సోవియటు యంత్రాలకు ఏజెంట్లయిన కలకత్తా భారతపారిశ్రామిక, వ్యాపార శాఖ్పోరేషన్‌కు అధిపతియైన శ్రీ గోయెంకా ఉత్సవసభకు అధ్యక్షత వహించారు

శ్రీ రామచంద్రారెడ్డిగారు యింకా యిలా అన్నారు

మనం వ్యవసాయ రంగంలో యంత్రాలను ప్రవేశపెట్టాలా లేక అందు బాటులోవున్న మానవశక్తినే యింకా ఎక్కువ వేసుకోవాలా అన్న సమస్యను పరిష్కరించడం చాలకష్టమైనది అందుచేత ఉత్పత్తినిఅధికం చేయడానికి యంత్రాలను వాడుతూనే మరో వైపున మానవశక్తినికూడా వినియోగించుకునే విధంగా మనం పథకాలు వేసుకోవాలి భారతదేశంలో ప్రతిఒకటి రెండు ఎకరాలకైనాసరే ఒకమనిషి, ఒకజాగలి కావాలి కాని ఇతర దేశాల్లో అలాకాదు అందుచేతనే మనం ఉత్పత్తి విషయంలో వెనుకబడిపోతున్నాం

"అన్నిరకాల భూములకు పనికివచ్చే తేలికరకమైనవీ పెద్దవీ ట్రాక్టర్లు సోవియట్‌లోవున్నాయని కూడా చెప్పారు సోవియట్ ట్రాక్టర్లను తెలంగాణా ప్రాంతంలోకూడా ప్రవేశపెట్టడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తానని కాశ్పోరేషన్ వారికి హామీయిస్తున్నా"

తరువాత సోవియట్ ప్రతినిధి కుచిన్‌లోవ్ మాట్లాడుతూ గతమూడు సంవత్సరాల్లోనూ సోవియట్ యూనియన్ భారతదేశానికి మూడువేల ట్రాక్టర్లను ఎగుమతి చేసిందన్నారు ఈ ఎగుమతులు రూపాయి చెల్లింపు ప్రాతిపదికమీదనే జరిగాయన్నారు దీనివల్ల భారతదేశానికి విదేశీ మారకద్రవ్యం ఆదాఅవుతుంది

తర్వాత శ్రీ గోయెంకామాట్లాడుతూ కొన్ని మెయిల్ రిపైరింగ్ బాస్లు సోవియటు నుండి భారతదేశం వస్తున్నాయని, ఇవి గ్రామీణ ప్రాంతాల్లో సంచారం చేస్తూ, రైతుకు అవసరమొచ్చినప్పుడల్లా ట్రాక్టర్ల బాగుచేతకు తోడ్పడతాయని చెప్పారు

నేటి ప్రదర్శనలో భారీ, తేలిక ట్రాక్టర్లు చూపబడ్డాయి

హైదరాబాదు దరవరలు

(భారత్ గ్రామీణ్ ట్రేడింగ్ కంపెనీ, ఉస్మాన్ గంజ్) ఫోన్ 4451

హైదరాబాద్, ఫిబ్రవరి 5

(వల్లా 120 సేర్లు)

	రు	న పై
సెం 24 బియ్యం	75-00	78-00
కంకసున్నాలు	88-00	84-00
అక్కర్లు సెందటిరకం	65-00	67-00
కరంగల్లు (1వ రకం)	82-50	90-00
కరంగల్లు 2వ రకం	78-00	75-00
సన్నబియ్యం పొడవి)	72-00	78-00
19 సెం బియ్యం	61-00	65-00
జాజాకురంబియ్యం	62-50	64 00
పొలఅక్కుర్బుబియ్యం	61 00	62-00
పొంబాయ్ 9	68 00	71 00
తెల్ల జొన్నలు	41 00	42-00
చట్టి జొన్నలు	41-00	42-00
పచ్చ జొన్నలు	42-00	48 50
పసుపు	109-00	112-00
కందులు పెద్దవి	55-00	59-00
కందులు చిన్నవి	46-00	47-25
పెసలు	47-00	48 00
మినుములు	50 00	51-00
శెనగలు	50-00	52-00
తెల్లం	61-00	64-00
మిర్చి	170-00	280-00
చింతపండు (కొత్తది)	80-00	110-00
ఉల్లిగడ్డలు	18-00	20 00
పత్తులు	40-00	41-50
గోధుమలు ఐస్సీ	93-00	95-00
గోధుమలు వర్షతి	98-00	105-00
తుమ్మలు		61-00
నువ్వులు (తెల్లవి)	100-00	105-00
కందిపప్పు పెద్దది	66-00	68-00
కందిపప్పు చిన్నది		66-00
శెనగపప్పు	58-00	60-00
పెసరపప్పు		70-00
మినప్పప్పు		78-00
లంకపిండి		50-00
ఇలాతిశాయ	71-00	72-00
బొబ్బర్లు		45-00
అల్లం		7-00
ఎల్లిగడ్డలు	5-00	5-50
పలుకునూనె		19-50
ఆలుగడ్డ		8-75

80 ఏండ్లు నిండిన వొరోషిలోవ్

ఖాట్మండు, ఫిబ్రవరి 4

సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్‌కు నేడు 80 ఏండ్లు వచ్చాయి

వొరోషిలోవ్ తన పుట్టినరోజు పండుగను ప్రకృతి దృశ్యాలమధ్య, అనేక విందులలోనూగడిపారు నేపాల్ రాజు మహేంద్ర, భారత రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, నేపాల్ ప్రధాని కొయిరాలాలు ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలందించారు

సింహళ స్వాతంత్ర్యోత్సవం

కొలంబో, ఫిబ్రవరి 8

సింహళ దేశం నేడు 12 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నది

అల్జీరియా డిగాల్ పర్యటన రద్దు

పారిస్, ఫిబ్రవరి 8

ఫిబ్రవరి 5 న అల్జీరియా వెళ్ళవలసిన ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ తనపర్యటనను వాయిదా వేయవచ్చునని అధ్యక్షభవనానికి చెందిన సన్నిహిత వర్గాలు తెలుపుతున్నాయి

అయితే యింతవరకు మరో తేదీ ప్రకటించ బడలేదు

డిగాల్‌కు విశేషాధికారులను ఇస్తూ జాతీయ శాసనసభచేసిన నిర్ణయాన్ని ఫ్రెంచి సెనేట్ కూడా ఆమోదించింది బిల్లుకు అనుకూలంగా 216, వ్యతిరేకంగా 89 ఓట్లు వచ్చాయి

1957-58లో చక్కెర ఫ్యాక్టరీలకు సెస్సు

హైదరాబాద్, ఫిబ్రవరి 4

1957-58 సీజనులో మద్రాసు చక్కెర ఫ్యాక్టరీల చట్టంక్రింద ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లక్షా 32 వేల 700 రూపాయల 28 నయాపైసలను చక్కెరఫ్యాక్టరీలకు సెస్సు రూపంలో చెల్లించింది (వి వి)

కాస్మికా
టాల్‌కమ్ పౌడరు
కుటుంబాని కంతకూ మంచిదైన కాస్మికా టాల్‌కమ్ పౌడరువే యిక మీరు ఎల్లప్పుడూ వాడండి అతి కోమలమైన చర్మానికికూడా ఎంతో ప్రియమైనదై కాస్మికా వర్షన్నును ప్రకాశవంతంగా చేస్తుంది అంతేకాక ఉదయకాలపు స్వచ్ఛతను సాయంకాలం వరకు అలాగే ఉంచుతుంది
కాస్మికా చర్మ సౌందర్యానికి ఒక కానుక
కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-1

విజయవంతమైన 2వ వారం



తెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కవుతరం పంచాయతీ యేరియాలో యీ దిగువ మెటలు రోడ్డు వేయుటకు గాను సీలు వేయబడిన టెండర్లు కవుతరం పంచాయతీ ఆఫీసులో, దిగువ సంతకం చేసిన వారికి ది 15-2-60 తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి ఆ తేదీనే 4-30 గంటలకు తెరువబడును యితర వివరములు పంచాయతీ ఆఫీసునుండి పొందవచ్చును టెండరు ఫారం 1కి ఖరీదు రు 1 00

పని (1) కొల్లి శాంతయ్యబజారుకు మెటలు వేయుట - ఎస్టిమేటు రు 900/- డిపాజిట్టు రు 45/-, (2) కోనేరు పుత్తరంవీధికి మెటలువేయుట- ఎస్టిమేటు రు 2000/- డిపాజిట్టు, రు 100/- (3) స్కూలు తూర్పువీధికి మెటలువేయుట - ఎస్టిమేటు రు 2000/- డిపాజిట్టు రు 100/-

(సం) పి రామసుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

డిస్ట్రిబ్యూటర్లు ఆంధ్ర పిడెడ్: విజయా పిక్చర్స్! నైజాం ఈస్టిండియా ఫిలిం కంపెనీ మైసూరు శారదా మూవీస్

సంపాదకవర్గం కొటూరు హనుమంతరావు (అధ్యక్షులు), శాస్త్రిగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ శాస్త్రిగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు ప్రింటర్సు, విజయవాడ -